CELEBRATING 11TH YEAR ANNIVERSARY

ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 9 సంచిక : 111 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ శనివారం 27 డిసెంబర్ 2025 వెల : 1/-రూ ॥

VOLUME :9 ISSUE : 111 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA SAT 27 DECEMBER 2025 PRICE : 1/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur



# రౌడీయిజం చేస్తే రాష్ట్ర బహిష్కరణే

## సీఎం చంద్రబాబు స్ట్రిక్ట్ వార్నింగ్



- తిరుపతిలో నూతన జిల్లా పోలీసు కార్యాలయం ప్రారంభం
- హాజరైన సీఎం చంద్రబాబు
- రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- తిరుమల పవిత్రతను కాపాడాలని పోలీసులకు దిశానిర్దేశం
- టెక్నాలజీతో నేరాలను అదుపు చేయాలని పిలుపు



పెన్ పవర్ డెస్క్:ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తిరుమల పుణ్యక్షేత్రం పవిత్రతను కాపాడటం, దేశ విదేశాల నుంచి తరలివచ్చే కోట్లాది మంది భక్తులకు పూర్తిస్థాయి భద్రత కల్పించడమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో ఎక్కడా రాజీపడే ప్రసక్తే లేదని, రాజకీయ ముసుగులో రౌడీయిజం, అరాచకాలకు పాల్పడితే ఎంతటివారైనా సరే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే రాష్ట్రం నుంచి బహిష్కరిస్తామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. శుక్రవారం తిరుపతిలో అత్యాధునిక వసతులతో నిర్మించిన నూతన జిల్లా పోలీసు కార్యాలయాన్ని (డీపీఓ) ముఖ్యమంత్రి చంద్రబాబు, హోంమంత్రి వంగలపూడి అనితతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. అంతకుముందు పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన ఆయన, నూతన కార్యాలయంలోని వసతులను పరిశీలించి, విజిటర్స్ పుస్తకంలో తన సందేశాన్ని రాశారు. కలియుగ వైకుంఠమైన తిరుమల క్షేత్రానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, ఇక్కడికి వచ్చే భక్తులలో భద్రతా భావాన్ని కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని అన్నారు. ముఖ్యంగా వైకుంఠ ఏకాదశి వంటి పర్వదినాల సమయంలో మరింత అప్రమత్తంగా వ్యవహరించి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు. నేరాల నియంత్రణలో ఆధునిక టెక్నాలజీని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. డ్రోన్ల ద్వారా

వివరాలు 2లో..

భీమవరం కొత్త డీఎస్పీగా రఘువీర్ విష్ణు...

## శాంతిభద్రతలపై రఘురామ దిశానిర్దేశం

- భీమవరం నూతన డీఎస్పీగా రఘువీర్ విష్ణు బాధ్యతల స్వీకరణ
- డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజుతో మర్యాదపూర్వక భేటీ
- శాంతిభద్రతల విషయంలో రాజీ వద్దని స్పష్టం చేసిన రఘురామ
- ఉండి నియోజకవర్గం మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటుకు నిర్ణయం



పెన్ పవర్ డెస్క్:పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం సబ్-డివిజన్ నూతన డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ)గా రఘువీర్ విష్ణు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజును భీమవరంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉండి నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణపై

వివరాలు 2లో..

## తిరుపతిలో ఆర్ఎస్ఎస్ చీఫ్, సీఎం చంద్రబాబు...

### భారతీయ విజ్ఞాన సమ్మేళన్‌కు శ్రీకారం



- తిరుపతిలో భారతీయ విజ్ఞాన సమ్మేళన్‌ను ప్రారంభించిన మోహన్ భగవత్, చంద్రబాబు
- పిల్లలకు స్పైడర్‌మ్యాన్ కాదు, హనుమంతుడి గురించి చెప్పాలన్న సీఎం
- తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్
- సాధారణ భక్తులతో కలిసి అన్నప్రసాదం స్వీకరించిన భగవత్
- ప్రాచీన భారత విజ్ఞానాన్ని ఆధునికతతో అనుసంధానించడమే సదస్సు లక్ష్యం

వివరాలు 2లో..

జలాంతర్గామిలో ప్రయాణించనున్న

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



- 28న కర్ణాటకలోని కర్వార్ హార్బర్ నుంచి ప్రయాణించనున్న రాష్ట్రపతి
- నాలుగు రోజుల పాటు గోవా, ఝార్ఖండ్, కర్ణాటకలలో పర్యటించనున్న రాష్ట్రపతి
- జలాంతర్గామిలో ప్రయాణిస్తారని తెలిపిన రాష్ట్రపతి భవన్

పెన్ పవర్ డెస్క్:రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జలాంతర్గామిలో ప్రయాణించనున్నారు. ఈ నెల 28న కర్ణాట కలోని కార్వాడ్

వివరాలు 2లో..

## హైదరాబాద్ - విజయవాడ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్

- క్రిస్మస్ ముగియడంతో హైదరాబాద్ వైపు విపరీతంగా వాహనాల ఒత్తిడి
- టోల్ గేట్ల వద్ద కిలోమీటర్ల మేర నిలిచిన ట్రాఫిక్
- ట్రాఫిక్‌తో తీవ్రంగా ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు



పెన్ పవర్ డెస్క్:వరుసగా వచ్చిన క్రిస్మస్ సెలవులు ముగియ డంతో హైదరాబాద్‌విజయవాడ జాతీయ రహదారి భారీ ట్రాఫిక్‌తో నిండిపోయింది. క్రిస్మస్ అనంతరం ఆఫీసులు, కాలేజీలు, పాఠశాలలు తిరిగి ప్రారంభం కావడంతో ఒకేసారి లక్షలాది

వివరాలు 2లో..

## మెడికల్ అన్‌ఫిట్ ఆర్టీసీ ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త

- మెడికల్ అన్‌ఫిట్‌గా తేలిన ఆర్టీసీ ఉద్యోగులకు ఊరట
- వారికి ప్రత్యామ్నాయ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలని నిర్ణయంః
- 2020 జనవరి 1 తర్వాత అన్‌ఫిట్ అయిన వారికి వర్తింపు
- ఈ నిర్ణయంపై ఉద్యోగ వర్గాల్లో హర్షం



వివరాలు 2లో..

## ఢిల్లీ హైకోర్టులో పవన్ కల్యాణ్ కు ఊరట

- పవన్ కల్యాణ్ వ్యక్తిగత హక్కులకు ఢిల్లీ హైకోర్టు రక్షణ
- ఆయన పేరు, ఫొటో, వాయిస్‌ను వాణిజ్యపరంగా వాడొద్దని ఆదేశం
- ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ వంటి సంస్థలకు కీలక సూచనలు
- ఏఐ, డీప్‌ఫేక్‌ల ద్వారా కంటెంట్ సృష్టిపైనా ఆంక్షలు
- ఫ్యాన్ పేజీలకు మినహాయింపు... స్పష్టమైన డిస్‌క్లెయిమర్ తప్పనిసరి



పెన్ పవర్ డెస్క్:టాలీవుడ్ పవర్ స్టార్, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ఢిల్లీ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఆయన పేరు, చిత్రం, గొంతు, వ్యక్తిగత గుర్తింపులను ఎలాంటి అనుమతి లేకుండా వాణిజ్య ప్రయోజనాల కోసం

వివరాలు 2లో..

## కల్తీ మద్యం కేసులో కీలక మలుపు.. ఐదుగురు నిందితుల విచారణకు కోర్టు గ్రీన్ సిగ్నల్

- నకిలీ మద్యం కేసులో ఐదుగురు నిందితులకు కస్టడీ
- మూడు రోజుల పాటు విచారించనున్న సిట్ అధికారులు
- తంబళ్లపల్లి కోర్టు అనుమతితో పోలీసుల అదుపులోకి నిందితులు
- మదనపల్లె సబ్‌జైల్ నుంచి ఎక్సైజ్ స్టేషన్‌కు తరలింపు



పెన్ పవర్ డెస్క్:రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నకిలీ మద్యం కేసు దర్యా ప్తులో కీలక ముందడుగు పడింది. ఈ కేసులోని ఐదు గురు ప్రధాన నిందితులను మూడు రోజుల కస్టడీకి ఇస్తూ తంబళ్లపల్లి కోర్టు అనుమతి ఇచ్చింది. కోర్టు ఆదేశాలతో ఎక్సైజ్ పోలీసులు ఈరోజు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. ఈ కేసులో ఏడుగురు నిందితులను కస్టడీకి ఇవ్వాలని కోరుతూ ఎక్సైజ్ పోలీసులు తంబళ్లపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఐదుగురు నిందితులను మూడు రోజుల పాటు పోలీసు కస్టడీకి అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం మదనపల్లె సబ్‌జైల్లో రిమాండ్‌లో

వివరాలు 2లో..

## ఢిల్లీ వాయు కాలుష్యంపై సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన



- దీర్ఘకాలిక పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలన్న సీజేఐ
- పర్యావరణ సంస్థలు, నిపుణులు సమర్థవంతంగా పరిష్కారం కనుగొంటారని ఆశాభావం
- ఢిల్లీలో పెరుగుతున్న వాయు కాలుష్యంపై ప్రమాదకర స్థాయిలో పెరుగుతోందని ఆందోళన

వివరాలు 2లో..

## పరకామణి కేసు... హైకోర్టు కీలక ఆదేశాలు

- నిందితుడు రవికుమార్ ఆస్తులపై మధ్యంతర నివేదికను కోర్టుకు సమర్పించిన రవికుమార్
- కొన్ని కీలక అంశాలపై స్పష్టత రావాల్సి ఉందన్న కోర్టు
- తదుపరి విచారణ జనవరి 5వ తేదీకి వాయిదా

పెన్ పవర్ డెస్క్: తిరుమల పరకామణి లో జరిగిన చోరీ కేసు మరో కీలక దశకు చేరుకుంది. ఈ కేసుకు సంబంధించి ప్రధాన నిందితుడు రవికుమార్‌తో పాటు అతడి కుటుంబ సభ్యుల ఆస్తులపై ఏసీబీ మధ్యంతర నివేదికను సిద్ధం చేసి ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు సమర్పించింది. ఈ నివేదికను ఏసీబీ డీజీ నేరుగా కోర్టుకు అందజేయడం విశేషం.



వివరాలు 2లో..

## పాకిస్థాన్ వద్ద అణ్వాయుధాలు జార్జ్ బుష్ హయాంలోనే ఆందోళన వ్యక్తం చేసిన పుతిన్



- 2001-2008 మధ్య పుతిన్, జార్జ్ బుష్ మధ్య జరిగిన ప్రైవేటు సంభాషణ బహిర్గతం
- పాకిస్థాన్ అణ్వాయుధాలు కలిగిన ఒక సైనిక కూటమని బుష్‌తో పేర్కొన్న పుతిన్
- పాకిస్థాన్‌పై ఎందుకు ఒత్తిడి తీసుకురావడం లేదని ప్రశ్నించిన పుతిన్

వివరాలు 2లో..

# పాకిస్థాన్ వద్ద అణ్వాయుధాలు జార్జ్ బుష్ హయాంలోనే ఆందోళన వ్యక్తం చేసిన పుతిన్

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, అమెరికా మాజీ అధ్యక్షుడు జార్జ్ డబ్ల్యూ బుష్‌ల మధ్య 2001 నుంచి 2008 మధ్య జరిగిన ప్రైవేటు సంభాషణలు వెలుగులోకి వచ్చాయి. ఈ మేరకు అమెరికాకు చెందిన నేషనల్ సెక్యూరిటీ ఆర్కైవ్స్ ఆ వివరాలను బహిర్గతం చేసింది. పర్వేజ్ ముషారఫ్ నేతృత్వంలోని అణు కార్యక్రమాన్ని ఆనాడు పుతిన్, జార్జ్ డబ్ల్యూ బుష్ తీవ్ర సమస్యగా పరిగణించినట్లు ఆ వివరాల ద్వారా తెలుస్తోంది.పాకిస్థాన్ అణ్వాయుధాలు కలిగిన ఒక సైనిక కూటమి అని పుతిన్ ఒకసారి నాటి అమెరికా అధ్యక్షుడు జార్జ్ డబ్ల్యూ బుష్ వద్ద ఆందోళన వ్యక్తం చేశారని ఇది వెల్లడిస్తోంది. 2001లో స్లొవేనియాలో జరిగిన ఓ సమావేశానికి పుతిన్, బుష్ హాజరయ్యారు. ఈ క్రమంలోనే పాక్ అణ్వాయుధాల అంశంపై వీరిరువురూ చర్చించారు. అణు కార్యక్రమాల నిబంధనలను ఉల్లంఘించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న దేశాల విషయంలో వ్యవహరించినట్లుగా పాకిస్థాన్‌పై ఎందుకు ఒత్తిడి తీసుకురావడం లేదని పుతిన్ ప్రశ్నించారు.పాకిస్థాన్ అణ్వాయుధాలు కలిగిన సైనిక కూటమి అని, అక్కడ ప్రజాస్వామ్యం లేదని, మిలిటరీ పాలన ఉందని పుతిన్ పేర్కొన్నారు. కానీ పశ్చిమ దేశాలు పాకిస్థాన్‌పై ఎలాంటి ఒత్తిడి తీసుకురావడం లేదని ఆయన అన్నారు. ఈ అంశంపై మాట్లాడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. పాకిస్థాన్ అణ్వాయుధాల పట్ల ఉదాసీనంగా ఉండటంపై ఆయన పలు అనుమానాలు వ్యక్తం చేశారు.పుతిన్ వ్యాఖ్యలతో బుష్ ఏకీభవించారు. అక్రమ అణు వ్యాపారంపై అమెరికా అధ్యక్షుడు బుష్ కూడా ఆందోళన వ్యక్తం చేశారు.

ఇరాన్ అణు కార్యక్రమంలో పాకిస్థాన్ యూరేనియాన్ని గుర్తించినట్లు 2005లో జరిగిన మరో సమావేశంలో బుష్ వద్ద పుతిన్ ప్రస్తావించారు. పాకిస్థాన్ అక్రమ వ్యాపారం కలవరపరిచే అంశమేనని బుష్

కూడా అంగీకరించారు.అన్ని రకాలుగా ఉల్లంఘనలకు పాల్పడుతూ ప్రమాదకర పదార్థం చేతులు మారడంపై బుష్, పుతిన్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య జవాబుదారీతనం లేని ప్రభుత్వాల చేతుల్లో అణ్వాయుధాలు అధికంగా ఉన్నాయని పుతిన్ పలుమార్లు ఆందోళన వ్యక్తం చేశారు. దానిని బుష్ కూడా సమర్థించినట్లు ఆ పత్రాలు వెల్లడిస్తున్నాయి.

## ఎడిటర్ వ్యూ

## డేంజర్‌లో బయో మెడికల్ వ్యర్థాలు

ప్రపంచవ్యాప్తంగా వైద్యసేవలు, ప్రయోగశాల పరిశోధనలు, బయోటెక్నాలజీ కార్యకలాపాలు విస్తరించడంతో బయోమెడికల్ వ్యర్థాల ఉత్పత్తి రోజురోజుకు పెరుగుతోంది. శస్త్రచికిత్స అవశేషాలు, రసాయన మిగులు, సూక్ష్మజీవ కల్చర్లు, వాడిన పరికరాలు వంటి పదార్థాలు సరిగా నిర్మూలించకపోతే గాలి, నీరు, నేలపై ప్రమాదకర ప్రభావాలు చూపుతాయి. అభివృద్ధి చెందిన దేశాలు ఆటోక్లేవ్, మైక్రోవేవ్ స్టెరిలైజేషన్, డిజిటల్ ట్రాకింగ్ వంటి పద్ధతులతో నియంత్రణ బలోపేతం చేస్తున్నప్పటికీ అభివృద్ధి చెందుతున్న దేశాలు మౌలిక వనరుల కొరత, శిక్షణ లోపం, నిబంధనల అమలు, నిర్లక్ష్యం వంటి సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. వేగంగా పెరుగుతున్న ఆరోగ్య సేవల అవసరం ప్రపంచవ్యాప్తంగా సమర్థవంతమైన వ్యర్థ నిర్వహణ వ్యవస్థల ప్రాముఖ్యతను మరింత పెంచుతోంది. సంక్రమణకారక జీవులు కలిగిన వ్యర్థాలు అనుకోని గాయాల ద్వారా హెపటైటిస్ వంటి ప్రమాదకర వ్యాధులను మనుషుల్లో వ్యాప్తి చేస్తాయి. రసాయనాలు, ఔషధ అవశేషాలు నదులు, చెరువులు, భూగర్భ జలాలలో కలిస్తే దీర్ఘకాలంలో చేపలు, పక్షులు, పశువుల ఆరోగ్యం దెబ్బతింటుంది. హెవీ మెటల్స్ జీవుల శరీరాల్లో నిల్వయ్యే బయో-అక్యుములేషన్ ప్రభావం ఆహార గొలుసును కూడా అస్థిరం చేస్తుంది. పక్కదారి ద్వారా మనుషులకే తిరిగి విషపూరిత ప్రభావాలు చేరుతాయి. యాంటీబయాటిక్ అవశేషాలు సూక్ష్మజీవుల్లో ఔషధ నిరోధకతను పెంపొందించి, చికిత్సను కష్టతరం చేస్తాయి. శుద్ధీకరణ లేకుండా విడుదలయ్యే వ్యర్థాలు జలవనరుల రసాయన నిర్మాణాన్ని మారుస్తాయి. భారీ లోహాలు నీటిలో కరుగుతూ చేపల నాడీ వ్యవస్థను దెబ్బతీస్తాయి. హార్మోన్ ప్రభావిత సమస్యల పెరుగుదలతో పాటు, ప్రజనన సామర్థ్యాలను కూడా తగ్గిస్తాయి. పాథోజెన్లు నీటి ద్వారా ప్రయాణించి పశువులు, పక్షులు, వన్యజీవులలో సంక్రమణలు కలిగిస్తాయి. మురికి డంపింగ్ ప్రదేశాల వద్ద సంచరించే జంతువులు కలుషిత పదార్థాలు తిని మరణిస్తాయి లేదా తీవ్రమైన అనారోగ్యం చెందుతున్నాయి. పర్యావరణ శృంఖలం లోని ఒక మెట్టుకు నష్టం కలిగితే మొత్తం ఎకోసిస్టం అస్థిరమవుతుంది. ఈ పరిణామాలు నీటి వనరుల సంరక్షణ, జీవవైవిధ్యం పరిరక్షణ అసమతుల్యతకు దారితీస్తాయి. అంతర్జాతీయంగా ఔనూ, ఖచీజ్యూ, ఔశీతీశ్రీస ధ్థుఅని వంటి సంస్థలు సురక్షిత పారిశుద్ధ్య ప్రమాణాలను సూచిస్తూ దేశాల సామర్థ్య వృద్ధికి సాంకేతిక సహాయాన్ని అందిస్తున్నాయి. అనేక దేశాలు బర్నింగ్ తగ్గించి నాన్-బర్న్ టెక్నాలజీల వైపు మళ్లి శాస్త్రీయ విధానాలను బలోపేతం చేస్తున్నాయి. భారతదేశం బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్, 2016 ద్వారా కలర్ కోడ్ సెగ్రిగేషన్, ఆన్‌లైన్ ట్రాకింగ్, లైసెన్స్ కలిగిన ట్రీట్మెంట్ ప్లాంట్‌లకు తప్పనిసరి బదిలీ వంటి నిబంధనలను అమలు చేస్తోంది. అయినప్పటికీ వేగవంతమైన నగరాల విస్తరణ, చిన్న క్లినిక్‌ల నియంత్రణ లోపం, శిక్షణ కొరత వంటి సవాళ్లు ఇంకా కొనసాగుతున్నాయి. ఆటోక్లేవ్, మైక్రోవేవ్ స్టెరిలైజేషన్, కెమికల్ ఇనాక్టివేషన్, డిజిటల్ ట్రాకింగ్ వంటి ఆధునిక పద్ధతులు వ్యర్థాల ప్రమాద స్థాయిని తగ్గిస్తున్నాయి. సేఫ్టీ ఇంజనీర్డ్ శార్ప్ పరికరాలు, వ్యక్తిగత రక్షణ పరికరాల వినియోగం, ఎక్స్‌పోజర్ తర్వాత చికిత్స ప్రోటోకాల్‌లు ఆరోగ్య కార్యకర్తల భద్రతను పెంచుతున్నాయి. అనేక దేశాలు వర్కర్లకు ఇన్సూరెన్స్, ప్రమాద పరిహారం పథకాలను అమలు చేస్తూ వృత్తి ప్రమాదాలను తగ్గించే ప్రయత్నం చేస్తున్నాయి. భారతదేశం కూడా పర్యవేక్షణా వ్యవస్థను బలోపేతం చేసి, పబ్లిక్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను మెరుగుపరచాలి. శాస్త్రీయ పద్ధతులు, నిబంధనల కఠిన అమలు, సమాజం భాగస్వామ్యం కలిసినప్పుడే ప్రపంచం, భారతదేశం బయోమెడికల్ వ్యర్థాల సంక్షోభాన్ని సమర్థవంతంగా ఎదుర్కోగలవు.

## పరకామణి కేసు... హైకోర్టు కీలక ఆదేశాలు

- మొదటి పేజి తరువాయి

ఈ నివేదికను స్వీకరించిన ఏపీ హైకోర్టు, దానిని పూర్తిగా పరిశీలించిన అనంతరం తగిన ఉత్తర్వులు జారీ చేస్తామని స్పష్టం చేసింది. అదే సమయంలో ఈ వ్యవహారంలో మరో ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సిన అవసరం ఉందా లేదా అనే అంశాన్ని కూడా పరిశీలించాలని సీఐడీకి ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి కీలక వ్యాఖ్యలు చేశారు. కేసుకు సంబంధించిన దర్యాప్తు చాలా వరకు పూర్తయినట్లు కనిపిస్తున్నప్పటికీ, ఇంకా కొన్ని కీలక అంశాలపై స్పష్టత రావాల్సి ఉందని కోర్టు అభిప్రాయపడింది. ముఖ్యంగా ఆస్తుల సమీకరణ, అక్రమ లావాదేవీలు, ఇతరుల పాత్రపై లోతైన విచారణ అవసరమని సూచించింది. తదుపరి విచారణను 2026 జనవరి 5వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది.

## తిరుపతిలో ఆర్ఎస్ఎస్ చీఫ్, సీఎం చంద్రబాబు...

ఆర్ఎస్ఎస్ చీఫ్ డాక్టర్ మోహన్ భగవత్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం తిరుపతిలో ఒకే వేదికను పంచుకున్నారు. స్థానిక జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన 7వ భారతీయ విజ్ఞాన సమ్మేళన్ (దీమా) 2025ను ఇరువురూ సంయుక్తంగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. "భారతీయ దృక్పథంతో సమగ్ర అభివృద్ధి" అనే థీమ్‌తో విజ్ఞాన భారతి ఈ నాలుగు రోజుల జాతీయ సైన్స్ సదస్సును నిర్వహిస్తోంది. ప్రాచీన భారతీయ జ్ఞానాన్ని, ఆధునిక శాస్త్రీయ పరిశోధనలతో అనుసంధానించడమే ఈ సదస్సు ముఖ్య లక్ష్యం.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, విజ్ఞాన సంపదను పిల్లలకు అందించాలని పిలుపునిచ్చారు. "పిల్లలకు స్పైడర్‌మ్యాన్, బ్యాట్‌మ్యాన్ గురించి కాదు, మన హనుమంతుడి గురించి చెప్పండి. రాముడు, కృష్ణుడు, శివుడి గురించి బోధించండి. రాక్షసుల స్వభావం కూడా వివరించాలి," అని అన్నారు. ప్రాచీన కాలంలో భారతదేశం ఒక విజ్ఞాన ఖని అని, వేల ఏళ్ల క్రితమే హరప్పా నాగరికత అద్భుతమైన పట్టణ ప్రణాళికను ప్రపంచానికి చూపిందని గుర్తుచేశారు. "సంఖ్యా వ్యవస్థకు కీలకమైన సున్నాను కనుగొన్నది భారతీయులే. ఈ ఆవిష్కరణ ప్రపంచ చరిత్రనే మార్చేసింది. మెదడుకు పదును పెట్టే చదరంగం ఆటను కనిపెట్టింది కూడా మనమే," అని ఆయన వివరించారు. ఈ సదస్సుకు హాజరయ్యే ముందు, మోహన్ భగవత్ గురువారం సాయంత్రమే తిరుపతికి చేరుకున్నారు. ఆయన మొదట శ్రీ భూ వరాహ స్వామిని, ఆ తర్వాత మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ సాధారణ భక్తులతో కలిసి శ్రీవారి అన్నప్రసాదాన్ని స్వీకరించడం విశేషం. శుక్రవారం ఉదయం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో పండితులు ఆయనకు వేదాశీర్వచనం అందించగా, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఇతర అధికారులు తీర్థప్రసాదాలు, శేషవస్త్రం అందజేసి సత్కరించారు.దక్షిణ భారతదేశంలో తొలిసారిగా జరుగుతున్న ఈ సదస్సు డిసెంబర్ 26 నుంచి 29 వరకు కొనసాగుతుంది. దేశవ్యాప్తంగా ఉన్న ఐఐటీ డైరెక్టర్లు, ఇస్రో, డీఆర్‌డీఓ, సీఎస్ఐఆర్ శాస్త్రవేత్తలు, వైస్-ఛాన్సలర్లు సహా సుమారు 1,500 మంది ప్రతినిధులు ఇందులో పాల్గొంటున్నారు. ఇస్రో, డీఆర్‌డీఓ వంటి ఆధునిక సంస్థలతో పాటు, సంప్రదాయ కళాకారుల ఆవిష్కరణలతో కూడిన 'సైన్స్ అండ్ టెక్నాలజీ ఎక్స్‌పో' ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

## జలాంతర్గామిలో ప్రయాణించనున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- మొదటి పేజి తరువాయి

నౌకాశ్రయం నుంచి ఆమె ప్రయాణం సాగుతుందని రాష్ట్రపతి భవన్ వెల్లడించింది. శనివారం నుంచి నాలుగు రోజుల పాటు ఆమె గోవా, ఝార్ఖండ్, కర్ణాటక రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె జలాంతర్గామిలో ప్రయాణిస్తారని ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్రపతి ముర్ము రెండు నెలల క్రితం రఫేల్ యుద్ధ విమానంలో గగన విహారం చేశారు. హర్యానాలోని అంబాలా వైమానిక స్థావరం నుంచి రఫేల్‌లో ఆమె ప్రయాణించిన విషయం తెలిసిందే. అంతకుముందు 2023 మే 8న అసోంలోని తేజ్‌పూర్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ నుంచి సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధ విమానంలో ఆమె విహరించారు. సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధ విమానంలో విహరించిన రెండో మహిళా రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము నిలిచారు. అంతకుముందు, 2009లో ప్రతిభా పాటిల్ గగనయానం చేశారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం కూడా 2006లో పుణే వాయుసేన స్థావరం నుంచి సుఖోయ్-30లో ప్రయాణించారు.

## హైదరాబాద్ - విజయవాడ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్

- మొదటి పేజి తరువాయి

మంది హైదరాబాద్ వైపు ప్రయాణం చేయడంతో రహదారిపై వాహనాల ఒత్తిడి విపరీతంగా పెరిగింది.ప్రత్యేకంగా పంతంగి, చౌటుప్పల్, కొర్లపాడు టోల్ గేట్ల వద్ద కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. నేషనల్ హైవే 65పై ఔటర్ రింగ్ రోడ్ నుంచి అబ్దుల్లాపూర్‌మెట్, హయత్‌నగర్, చౌటుప్పల్ వరకు ట్రాఫిక్‌తో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని ప్రాంతాల్లో గంటల తరబడి వాహనాలు కదలని పరిస్థితి నెలకొంది.ఇక ఆరు లేన్ల రోడ్డు విస్తరణ పనులు కూడా ట్రాఫిక్ సమస్యకు ప్రధాన కారణంగా మారాయి. చౌటుప్పల్, చిట్యాల, నార్కట్‌పల్లి, పంతంగి ప్రాంతాల్లో బ్రిడ్జిలు, అండర్‌పాస్‌ల నిర్మాణం కొనసాగుతుండటంతో రోడ్డు సామర్థ్యం గణనీయంగా తగ్గింది. దీంతో వాహనాలు నెమ్మదిగా కదులుతుండగా, ట్రాఫిక్ జామ్‌లు మరింత తీవ్రతరం అవుతున్నాయి. ఈ అభివృద్ధి పనులు పూర్తయ్యే వరకు ఇలాంటి పరిస్థితులు తప్పవని అధికారులు చెబుతున్నారు.రద్దీ పెరిగిన నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసులు రంగంలోకి దిగారు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వాహనాలను మళ్లిస్తూ ట్రాఫిక్‌ను నియంత్రించే ప్రయత్నం చేస్తున్నారు. అయితే, అత్యవసర సేవలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అంబులెన్స్‌లు సైతం ట్రాఫిక్‌లో చిక్కుకుపోతుండటంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో రాచకొండ ట్రాఫిక్ పోలీసులు కీలక సూచనలు చేశారు. జాతీయ రహదారి మీద ప్రయాణించే వారు వీలైనంత వరకు ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని, ప్రయాణానికి ముందు ఆన్‌లైన్‌లో ట్రాఫిక్ అప్‌డేట్‌లను చెక్ చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం కొనసాగుతున్న వాహనాల రద్దీ మరో రెండు రోజుల పాటు కొనసాగవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.

## రౌడీయిజం చేస్తే రాష్ట్ర బహిష్కరణే

- మొదటి పేజి తరువాయి

నిరంతర నిఘా ఉంచి, కీలక ఆధారాలను సేకరించాలని, నేరస్తుల ఆలోచనల కన్నా ఓ అడుగు ముందుండాలని పిలుపునిచ్చారు. 'విజిబుల్ పోలీసింగ్, ఇన్విజిబుల్ పోలీస్' అనే విధానాన్ని అనుసరించి, ప్రజలకు భరోసా ఇస్తూనే నేరగాళ్ల కదలికలను పసిగట్టాలని స్పష్టం చేశారు.

**గత పాలనపై తీవ్ర విమర్శలు**

గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా గాడి తప్పాయని చంద్రబాబు విమర్శించారు. కొందరు రాజకీయ అండతో చెలరేగిపోయారని, సమాజంలో భయాన్ని సృష్టించే సంస్కృతిని ప్రోత్సహించారని ఆరోపించారు. "రోడ్లు బ్లాక్ చేయడం, కత్తులతో జంతువులను బలిచ్చి ఆ రక్తంతో పోస్టర్లు నింపడం వంటి భయానక వాతావరణాన్ని సృష్టించారు. బంగారుపాళ్యంలో మామిడి కాయలు తొక్కించడం, గుంటూరులో ఒక వ్యక్తిని కాన్వాయ్ కింద తొక్కించి పొదల్లో పడేసి, తర్వాత అంబులెన్స్‌లో తీసుకెళ్లి చంపేయడం వంటి అమానవీయ ఘటనలు చూశాం. ఇలాంటివి పునరావృతం కాకుండా సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా ఆధారాలు పక్కాగా సేకరించాలి" అని పోలీసులకు సూచించారు.

**అక్రమార్కులపై కఠిన వైఖరి**

అక్రమాలకు పాల్పడితే సొంత పార్టీ నాయకులనైనా జైలుకు పంపిన చరిత్ర తమదని గుర్తుచేశారు. సెటిల్‌మెంట్లు, బెదిరింపులకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పారు. సోషల్ మీడియా వేదికగా వ్యక్తిత్వ హననానికి పాల్పడుతూ, అసభ్యకరమైన పోస్టులు పెట్టేవారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల నేతలు ఎవరూ ఇలాంటి చర్యలకు పాల్పడటం లేదని, కేవలం కొందరు రాజకీయ లబ్ధి కోసమే ప్రభుత్వంపై బురద చల్లుతున్నారని విమర్శించారు.ఇదే సమయంలో, తిరుపతి జిల్లాలో గంజాయి, డ్రగ్స్, ఎర్రచందనం స్మగ్లింగ్‌ను సమర్థవంతంగా అరికడుతున్న పోలీసు సిబ్బందిని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. పీడీ యాక్టులను ప్రయోగించి నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్న తీరును కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మెడికల్ అన్‌ఫిట్ ఆర్టీసీ ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ)లో పనిచేస్తూ వైద్యపరమైన కారణాలతో అనర్హులుగా (మెడికల్ అన్‌ఫిట్) తేలిన ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. అలాంటి వారికి ఇతర ప్రభుత్వ శాఖల్లో ప్రత్యామ్నాయ ఉద్యోగాలు కల్పించాలని నిర్ణయిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది.ఏపీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన తర్వాత, అంటే 2020 జనవరి 1 నుంచి మెడికల్ అన్‌ఫిట్‌గా నిర్ధారణ అయిన ఉద్యోగులందరికీ ఈ నిర్ణయం వర్తిస్తుంది. అనారోగ్య కారణాలతో ఉపాధి కోల్పోయిన అనేక మంది ఉద్యోగులు, వారి కుటుంబాలకు ఈ ఉత్తర్వుల వల్ల గణనీయమైన భరోసా లభించనుంది.గతంలో ఆర్టీసీలో ఉండగా మెడికల్ అన్‌ఫిట్‌గా తేలితే ఉద్యోగం కోల్పోవాల్సి వచ్చేది. అయితే, ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనమైన నేపథ్యంలో, వారిని కూడా ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించి, వారి అర్హతలకు అనుగుణంగా ఇతర శాఖల్లో సర్దుబాటు చేయాలని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ తాజా చర్యతో బాధిత ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగ భద్రత లభించనుంది. ఈ నిర్ణయంపై ఆర్టీసీ ఉద్యోగ వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది.

దీనిపై ఏపీ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పందించారు. ఏపీఎస్ఆర్టీసీ నుంచి ప్రభుత్వ సేవల్లోకి జనవరి 2020 లో విలీనం అయిన ఉద్యోగులు, వైద్యపరంగా విధులకు అనర్హులుగా ప్రకటించబడిన ప్రజా రవాణా శాఖ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించి తగిన చర్యలు ప్రారంభించిందని వెల్లడించారు. ఈ నేపథ్యంలో వికలాంగుల హక్కుల చట్టం2016 ప్రకారం అర్హత కలిగిన ఉద్యోగులకు ప్రాధాన్యత క్రమంలో ప్రత్యామ్నాయ ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. అవసరమైన మేరకు జిల్లా కలెక్టర్ల సహకారంతో ఇతర ప్రభుత్వ శాఖల్లో కూడా ప్రత్యామ్నాయ ఉద్యోగాల్లో నియామక అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తుందని వివరించారు.

ఈ చట్టంలోని నిబంధనల ప్రకారం, ఆమోదించిన జాబితాలోకి రాని వైద్య కారణాల వలన అనర్హులైన ఉద్యోగులకు, ఆర్టీసీ లో అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం మానిటరీ కాంపెన్సేషన్ అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వానికి ఉద్యోగుల పట్ల సానుకూలత ఉందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఎవరూ నష్టపోకుండా చూడటం కూటమి ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగుల జీవన భద్రత, వారి కుటుంబాల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

ఈ క్రమంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో సానుకూల దృక్పథంతో ముందుకు రావడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## కల్తీ మద్యం కేసులో కీలక మలుపు.. ఐదుగురు నిందితుల విచారణకు కోర్టు గ్రీన్ సిగ్నల్

- మొదటి పేజి తరువాయి

ఉన్న ఏ1 అద్దేపల్లి జనార్ధన్ రావు, ఏ26 జగన్మోహన్ రావు, ఏ28 తాండ్ర రమేశ్, ఏ27 తిరుమలశెట్టి శ్రీనివాసరావు, ఏ29 షేక్ అల్లబక్షులను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.కస్టడీకి తీసుకున్న వెంటనే నిందితులకు వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్య పరీక్షలు పూర్తయిన తర్వాత వారిని విచారణ నిమిత్తం మదనపల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కు తరలించనున్నారు. ఈ కేసుకు సంబంధించి ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు వీరిని ప్రశ్నించి కీలక సమాచారం రాబట్టే అవకాశం ఉంది. ఈ విచారణలో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి రావచ్చని అధికారులు భావిస్తున్నారు.

## భీమవరం కొత్త డీఎస్పీగా రఘువీర్ విష్ణు... శాంతిభద్రతలపై రఘురామ దిశానిర్దేశం

- మొదటి పేజి తరువాయి

రఘురామ దిశా నిర్దేశం చేశారు. శాంతిభద్రతల విషయంలో ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా, రాజీ పడకుండా పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు.శుక్రవారం ఉదయం బాధ్యతలు స్వీకరించిన వెంటనే డీఎస్పీ రఘువీర్ విష్ణు, డిప్యూటీ స్పీకర్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ భద్రతపై వీరి మధ్య చర్చ జరిగింది. నేరాల నియంత్రణ, పర్యవేక్షణ కోసం ఉండి నియోజకవర్గం మొత్తం సీసీ కెమెరాల నిఘా నీడలోకి తీసుకురావాలని నిర్ణయించినట్లు రఘురామ తెలిపారు. "నియోజకవర్గం మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం. శాంతిభద్రతల విషయంలో రాజీ పడొద్దు" అని డీఎస్పీకి స్పష్టం చేశారు. దీంతో పాటు భీమవరం పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణపైనా చర్చించారు.నూతన డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన రఘువీర్ విష్ణు గతంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)లో పనిచేశారు. అంతేకాకుండా ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక దళంలో భాగంగా కొసావోలో కూడా సేవలు అందించిన అనుభవం ఆయనకుంది.

## ఢిల్లీ హైకోర్టులో పవన్ కల్యాణ్ కు ఊరట

- మొదటి పేజి తరువాయి

దుర్వినియోగం చేయకుండా పలు ఆన్‌లైన్ సంస్థలు, ఏఐ ప్లాట్‌ఫారమ్‌లు, వెబ్‌సైట్లపై మధ్యంతర ఉత్తర్వులు (యాడ్-ఇంటరిమ్ ఇంజంక్షన్) జారీ చేసింది.తన వ్యక్తిగత, ప్రచార హక్కులకు (పర్సనాలిటీ అండ్ పబ్లిసిటీ రైట్స్) భంగం కలుగుతోందని ఆరోపిస్తూ పవన్ కల్యాణ్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ సింగ్ అరోరాతో కూడిన ఏకసభ్య ధర్మాసనం ఈ ఎక్స్‌పార్టీ ఆదేశాలు ఇచ్చింది. మూడు దశాబ్దాలుగా సినీ, రాజకీయ రంగాల్లో ఉన్న పవన్ కల్యాణ్‌కు గణనీయమైన వాణిజ్య బ్రాండ్ విలువ ఉందని, ఆయన వ్యక్తిగత హక్కులను కాపాడాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయపడింది.

పలు సంస్థలు పవన్ కల్యాణ్ అనుమతి లేకుండా ఆయన ఫొటోలతో టీ-షర్టులు, కప్పులు, పోస్టర్లు వంటివి అమ్ముతున్నాయని, ఏఐ టూల్స్ ద్వారా ఆయన గొంతు, ఫొటోలను వాడుతున్నారని, సోషల్ మీడియాలో ఫేక్ పేజీలు నిర్వహిస్తున్నారని పవన్ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనివల్ల పవన్‌కు పూడ్చలేని నష్టం వాటిల్లుతుందని ధర్మాసనం పేర్కొంది.ఈ నేపథ్యంలో ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, మీషో వంటి ఈ-కామర్స్ వేదికల నుంచి అలాంటి ఉత్పత్తులను తక్షణమే తొలగించాలని ఆదేశించింది. వాటిని అమ్ముతున్న విక్రయదారుల కేవైసీ వివరాలను పిటిషనర్‌కు అందించాలని సూచించింది. పవన్ పేరును దుర్వినియోగం చేస్తున్న వెబ్‌సైట్ లింకులను వారం రోజుల్లోగా తొలగించాలని స్పష్టం చేసింది. అయితే, ఫ్యాన్ పేజీలకు మాత్రం కొన్ని షరతులతో మినహాయింపు ఇచ్చింది. అవి 'ఫ్యాన్ పేజీ' అని స్పష్టమైన డిస్‌క్లెయిమర్ ఇవ్వాలని, లేనిపక్షంలో వాటిని కూడా నిలిపివేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 9వ తేదీకి వాయిదా వేసింది.

## ఢిల్లీ వాయు కాలుష్యంపై సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన

దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్య తీవ్రత ఆందోళన కలిగిస్తోంది. ఢిల్లీ వాయు కాలుష్యంపై వివిధ సంస్థలు, రాజకీయ నాయకులతో పాటు సుప్రీంకోర్టు కూడా పలు సందర్భాల్లో స్పందించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఈ అంశంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అయితే సంబంధిత సంస్థలు దీనికి పరిష్కారం కనుగొంటాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.దేశ రాజధానిని పీడిస్తున్న ఈ సమస్యను నివారించడానికి స్వల్పకాలిక ప్రయోజనాలు కలిగించే విధానాల కంటే దీర్ఘకాలిక పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. గోవాలో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన జస్టిస్ సూర్యకాంత్ మీడియాతో మాట్లాడుతూ, ఢిల్లీ వాయు కాలుష్యంపై పర్యావరణ సంస్థలు, నిపుణులు సమర్థవంతంగా పరిష్కారం కనుగొంటారని అభిప్రాయపడ్డారు.ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయిలో పెరుగుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం హానికర పొగమంచు ఢిల్లీలోని అనేక ప్రాంతాలను కమ్మేసింది. దీంతో దృశ్య నాణ్యత కూడా బాగా పడిపోయింది. వాయు కాలుష్యం తీవ్రంగా ఉండటంతో గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ స్టేజ్-4 కింద ఆంక్షల అమలును కొనసాగిస్తున్నారు. ఢిల్లీ వ్యాప్తంగా గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) గురువారం ఉదయం 220గా నమోదైంది. ఓ సమయంలో 310గా కూడా నమోదైనట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి వెల్లడించింది.



# మీన మేషాలు !

**చెరువుల వేలం దక్కించుకుని సోమ్ము ఎగవేత**

**లీజు చెల్లింపుల్లో ఉదాసీనత..–ఆదాయానికి గండి.**

**ఏలూరు డిసెంబర్ 26 పెన్‌పవర్ :** పంచాయితీల ఆదాయ వనరులు పెంచేందుకు..ఆయా గ్రామాల్లో చెరువుల్లో చేపల పెంపకానికి వేలం నిర్వహించడం ఆనవాయితీ.అధిక ధరకు వేలం దక్కించుకున్న గుత్తేదారులు..నిర్ణీత మొత్తాన్ని పంచాయితీకి చెల్లించాల్సి ఉంది.చేపల పెంపకంతో ఆదాయం ఆర్జించడం తప్ప..కొందరు గుత్తేదారులు పంచాయితీలకు లీజు చెల్లించేందుకు మాత్రం మీనమేషాలు లెక్కిస్తున్నారు.ఏలూరు దెందులూరు,ఉంగుటూరు,మాదేపల్లి నియోజక వర్గాలలో చేపల చెరువులు అధికంగా ఉన్నాయి.వనరులు తక్కువే..పంచాయితీలకు ఆర్ధిక సంఘం నిధులు మినహా అదనపు ఆదాయ వనరులు తక్కువ.చేపల చెరువులు పంచాయితీలకు మేజర్ ఆదాయ వనరులుగా ఉన్నాయి.వీటిని లీజుకు తీసుకుంటున్న వ్యక్తులు సకాలంలో నగదు చెల్లించకుండా ఎగనామం పెడుతున్నారు.ఆయా పంచాయితీలలో 10 ఏళ్ల లెక్కలు తీస్తే ..ఎక్కువ శాతం మంది డబ్బులు చెల్లించకుండా తప్పించుకుంటున్నారు.కార్యదర్శులు తమ కేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండటంతో బకాయిలు ఏళ్లుగా కొండల్లా పేరుకుపోయాయి.లీజు దారులతో కుమ్మక్కై బకాయిల వసూలులో జాప్యం చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.తాజా బదిలీల్లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కార్యదర్శులకు బకాయిల వసూలు తలకు మించిన భారంగా మారింది,

ఏలూరు మండలం : చాటపర్రు, కేడిపురం, మొండికోడు, గుడివాక లంక,పైడిచింతపాడు, పత్తికోళ్లంక, శ్రీపర్రు, కోమటిలంక, యాగనమిల్లి,కలకుర్రు, కొక్కిరాయిలంక,

పెదపాడు మండలం : పెదపాడు వసంతవాడ, పునుకొల్లు, నాయుడుగూడెం, రాజుపేట, గుడిపాడు, వసంతవాడ, గోగుంట, వడ్డిగూడెం, జయపురం, కొణికి, వీరమ్మకుంట, పాతముప్పర్రు,పునుకొల్లు, సకలాకొత్తపల్లి, సత్యవోలు.

దెందులూరు మండలం : దెందులూరు, శ్రీరామవరం, సానిగూడెం, కొత్తగూడెం, కొవ్వలి, గోపన్నపాలెం, చల్లచింతలపూడి,సోమవరప్పాడు,దోసపాడు,కొవ్వలి, పోతునూరు,పెరుగుగూడెం,

భీమడోలు మండలం : భీమడోలు, అంబర్‌పేట, గుండుగొలను,ఆగడాల లంక, పూళ్ల, పొలసానిపల్లి, సూరప్పగూడెం,కోడురుపాడు,చెట్టున్నపాడు, దుద్దేపూడి,కోరుకొల్లు, లక్ష్మిపురం,కూరెళ్లగూడెం. పంగిడిగూడెం.

తీర్మానాలుఅనుసరించాల్సిందే..ఎంపిడిఓలు

పంచాయితీల్లో చేపల చెరువులు లీజుకు తీసుకున్న వారు తీర్మానాలు అనుసరించి డబ్బులు చెల్లించాలి.సకాకంలో చెల్లించక పోతే చర్యలు తీసుకుంటాం.

# పెన్ పవర్

## ఉభయ గోదావరి

కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

## వీరమ్మకుంటలో కాలుష్యం వీరంగం



**ఏలూరు డిసెంబర్ 26 పెన్‌పవర్ :**సకాలంలో చెత్తను సంపద కేంద్రాలు,డంపింగ్ యార్డులకు తరలించక పోవడంతో పలువురు వాటికి నిప్పుపెట్టడంతో దట్టమైన పొగ అలముకుని స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పెదపాడు మండలం వీరమ్మకుంట పంచాయితీలో ఎక్కడ చూసినా రోడ్లవెంబడి వ్యర్థాలే దర్శనమిస్తున్నాయి. గ్రామంలోని స్మశాన వాటిక వద్ద,ఎదురుగా రహదారికి ఇరుపక్కల రహదారిని ఆనుకుని చెత్తకుప్పలు పేరుకుపోయాయి. స్థానిక దుకాణాల వద్ద నుండి వెలువడే ప్లాస్టిక్ వ్యర్థాలను ఇక్కడ వేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. బుధవారం సాయంత్రం నిప్పు పెట్టడంతో అటుగా పోకలు సాగించే వాహనచోదకులు,పాదచారులు,దట్టమైన పొగ,కళ్లమండలతో నానా ఇబ్బందులు పడ్డారు. రహదారి పక్కన చెత్త వేస్తే రూ.వెయ్యి జరిమానా విధిస్తామని పంచాయితీ అధికారులు హెచ్చరిక బోర్డులు పెట్టినా ఫలితం లేకుండా పోయిందని పలువురు వాపోతున్నారు. సంభందిత పర్యవేక్షణాధికారులు స్పందించి చెత్త సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

# ఈవీఎంల భద్రతకు పటిష్ట చర్యలు



జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ, పెన్ పవర్, డిసెంబర్ 26:**ఈవీఎం, వీవీపాట్స్ (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు) భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

గురువారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం వద్ద ఉన్న ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ షణ్మోహన్ రెవెన్యూ, ఎన్నికల, అగ్నిమాపక, పోలీస్ శాఖల అధికారులు, అలాగే జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎం, వీవీపాట్స్ భద్రతకు సంబంధించి అన్ని శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల ఈవీఎం గోదామును పరిశీలించి నివేదికలు పంపిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లాలోని గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి గోదా మును పరిశీలించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట కాకినాడ అర్బన్ తహసీల్దార్ వీ. జితేంద్ర, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటీ ఎం. జగన్నాథం పాల్గొన్నారు. అలాగే రాజకీయ పార్టీల ప్రతినిధులు జి. సాయిబాబా (టీడీపీ), ఎస్. అప్పారావు (బీఎస్పీ), పోలిశెట్టి శ్రీను (కాంగ్రెస్), కె. కృష్ణమోహన్ (ఆప్), ఆర్. వెంకటేశ్వరరావు (వైఎస్సార్సీపీ), సీహెచ్. రమేష్ బాబు (బీజేపీ), పలివెల వీరబాబు (సీపీఎం), ఎ. సత్యనారాయణ (జనసేన) తదితరులు హాజరయ్యారు. సంబంధిత శాఖల అధికారులు కూడా పాల్గొన్నారు

## మట్టి మాఫియా అక్రమ రవాణా బోడిపాలెం బ్రిడ్జికి ముప్పు



**కొత్తపేట, పెన్ పవర్, డిసెంబర్26;**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలోని మందపల్లి, కేదార్లంక, నారాయణలంక లంక భూముల్లో రాత్రిపగలు తేడా లేకుండా మట్టి మాఫియా అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోందని స్థానికులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం, కొందరు రాజకీయ నాయకుల అండదండలతోనే ఈ అక్రమ వ్యాపారం కొనసాగుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీ వాహనాల రాకపోకల వల్ల ఇప్పటికే బలహీనంగా ఉన్న బోడిపాలెం బ్రిడ్జి ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం ఉందని, అలా జరిగితే పరిసర గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోతాయని ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ మట్టి రవాణాను అరికట్టి, బ్రిడ్జి భద్రతపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# హిందూ సమాజ సంఘటితమే దేశ అభ్యున్నతికి మార్గం




**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 26 :** హిందూ సమాజాన్ని సంఘటితంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతీ ఒక్కరు బాధ్యతతో పనిచేయాల్సిన అవసరం ఉందని పలువురు వక్తలు పేర్కొన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా పెద్దాపురం పట్టణ పరిధిలోని శ్రీప్రకాష్ సినర్జీ స్కూల్ ఆవరణలో శుక్రవారం హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ పెద్దాపురం ఉప మండలం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమ్మేళనంలో పలువురు వక్తలు ప్రసంగించారు. భారతదేశానికి ఆత్మ, ప్రాణం హిందూ ధర్మం, సంస్కృతి, హిందూ సమాజమని, అలాంటి హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి సమైక్యపరచి మనదేశాన్ని విశ్వగురువుగా నిర్మాణం చేయాలనే లక్ష్యంతో రాష్ట్రీయ స్వయం సేవక్ 1925వ సంవత్సరంలో స్థాపించబడిందన్నారు. సంఘ్ ప్రయాణంలో వంద సంవత్సరాల నిరంతర కృషిని మన సఫల కార్యాన్ని ఒకసారి సింహావలోకనం చేసుకుంటూ భవిష్యత్ సాధన మార్గాన్ని దర్శిస్తూ ఈ మహత్కార్యంలో హిందూ సమాజాన్ని భాగస్వామ్యం చేసే లక్ష్యంతో హిందూ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రపంచంలో అత్యంత గొప్ప నాగరికత భారతదేశానిదని, దేశంలో ఉన్న సనాతన హిందూ ధర్మం గొప్పదనం ప్రపంచానికే తెలిసిందన్నారు. అయితే ఇంత గొప్పదేశంలో పుట్టిన మనకు దేశ ఔనత్యం గురించి తెలియదన్నారు. ప్రపంచం బాగుండాలని, అన్ని దేశాలు బాగుండాలని, మన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. సమాజ శ్రేయస్సు కోసం, సనాతన ధర్మం కోసం హిందువులు ఏకతాటిపై నడుస్తూ ఐకమత్యంగా ముందుకు సాగాలన్నారు. స్వామి వివేకానంద హిందూ ధర్మం కోసం అప్పట్లోనే విదేశీయులతో పోరాడారనీ, పురాణాలు, ఇతిహాసాలు, సాంప్రదాయాల ప్రారంభంతో సనాతన ధర్మం ప్రారంభమైందని, ఈ ధర్మం ప్రతిరూపమే హిందూ సమ్మేళనమని, ముఖ్యంగా సనాతన ధర్మం పాటించినప్పుడే ధర్మం నడుస్తుందన్నారు. హిందూ దేశంలో పుట్టిన కొంత మంది స్వార్థపరులు ప్రజలను మభ్యపెడుతున్నారని, బలవంతంగా మతాలను మార్చేందుకు పూనుకుంటున్నారనీ, వాటిని హిందువులు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. హిందూ సమాజాన్ని సంఘటితంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతీ ఒక్కరు బాధ్యతతో పనిచేయాల్సిన అవసరం ఉందని, స్వార్థాన్ని వదిలి ధర్మం, సమాజ రక్షణ కోసం పనిచేయడం ప్రతీ ఒక్క హిందువు ధర్మమని చెప్పారు. దేశంలో కొన్ని ప్రాంతాల్లో హిందువులపై హింసాత్మక చర్యలు జరుగుతున్నాయని, హిందువులను విడదీసే ప్రయత్నాలు, మత మార్పిడి చర్యలు, యువతను వ్యసనాలకు దారి తీసే కుట్రలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. యూనివర్సిటీలు, విద్యాసంస్థల్లో హిందూ సంస్కృతిని దూరం చేసేందేందుకు జరుగుతున్న ప్రచారాన్ని ఎదుర్కొనేందుకు సమాజం ఏకమై పనిచేయాలని పిలుపునిచ్చారు. హిందువుల జనాభా తగ్గుతున్న నేపథ్యంలో సమాజ రక్షణ కోసం భవిష్యత్ తరాలను బలపరిచే దిశగా ప్రతీ కుటుంబం బాధ్యత వహించాలని సూచించారు. ధర్మానికి వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారాన్ని ఖండించాలని సమాజ బలోపేతం కోసం అందరూ కలిసి ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన నిర్వహణ సమితి గౌరవ అధ్యక్షుడు మట్టే ఆదిశంకర్ (శ్రీలలితా ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్), అధ్యక్షుడు వల్లూరి సత్య శ్రీరామ్ (శ్రీవెంకటేశ్వర రైస్ ఇండస్ట్రీస్ అధినేత), విశిష్ట అతిథి మట్టే శ్రీనివాస్ (శ్రీలలితా ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్), ముఖ్య అతిథి పాలచర్ల సీతాదేవి (ప్రిన్సిపాల్, చాచా విద్యానికేతన్), ముఖ్య వక్త వాడ్రేవు మాణిక్యలరావు, విజ్ఞాన బ్రహ్మానంద ఆశ్రమం (గొల్లప్రోలు) స్వామిజీ నిర్భయానంద, సమితి గౌరవ సలహాదారుడు, ప్రముఖ వ్యాపారవేత్త జిగిని రాజేష్ కన్నా, ఉపాధ్యక్షులు మట్టే శ్రీనివాసరావు, పాణింగిపల్లి చలపతిరావు, చిటికెన కనక దుర్గారావు, ప్రధాన కార్యదర్శి చెరుకూరి రవికృష్ణ, కార్యదర్శులు ముత్యాల వెంకట్రావు, మేడిద చక్రం, కోశాధికారులు బొండాడ చిట్టిబాబు, వంకాయల సత్యనారాయణ, అధిక సంఖ్యలో ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో రంగాకు సుస్థిర స్థానం



**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 26 :** ప్రజల గుండెల్లో వంగవీటి మోహన రంగా సుస్థిర స్థానం సంపాదించుకున్నారని, రంగా మరణించినా నేటికీ ప్రజలు ఆయనను స్మరించుకోవడమే అందుకు నిదర్శనమని పలువురు పేర్కొన్నారు. మండల పరిధిలోని కాండ్రకోట గ్రామంలో వంగవీటి మోహన రంగా 37 వ వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రంగా పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారన్నారు. కుల మత రాజకీయాలకు అతీతమైన నాయకుడని కొనియాడారు. రంగా అభిమానులు అన్ని రాజకీయ పార్టీలలో ఉన్నారని, రంగా ఆశయాల సాధన కోసం కృషి చేస్తామని తెలిపారు. రంగా పేద ప్రజల ఆశాజ్యోతి అని, ఆయన జీవితం అంతా పేదల కోసం అంకితం చేశారన్నారు. అందుకే కులమతాలకు అతీతంగా అందరి మనసుల్లో రంగా నిలిచిపోయారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో

గవరసాన సూరిబాబు, జోకా నానాజీ, గవరసాన రాజశేఖర్, పల్ల గంగారావు, అడ్డగర్ల పెదబాబు, ఊటా నాగబాబు, అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు గంగవరం పరిధిలో పటిష్ట చర్యలు






హెచ్చరిక బోర్డులు, డ్రమ్స్, స్టాప్ బోర్డుల ఏర్పాటు

**గంగవరం, పెన్ పవర్ డిసెంబర్ 26:**రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు గంగవరం పోలీస్ స్టేషన్ పరిధిలో పటిష్ట చర్యలు చేపట్టినట్లు గంగవరం సబ్ – ఇన్స్పెక్టర్ బి. వెంకటేష్ తెలిపారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు ఈ చర్యలు అమలు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా గంగవరం పరిధిలో ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో మొత్తం 2 హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాటిలో నెమలి చెట్టు సెంటర్ వద్ద ఒకటి, పాత గంగవరం గ్రామ చివర ప్రమాదకర మలుపు వద్ద మరో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అలాగే 21 హెచ్చరిక డ్రమ్స్ ను నెల్లిపూడి బ్రిడ్జి వద్ద (02), పాత రామవరం మలుపు వద్ద (04), పెద్ద గార్లపాడు జంక్షన్ వద్ద (04), చిన్న గార్లపాడు మలుపు వద్ద (02), పాత గంగవరం గ్రామ చివర మలుపు వద్ద (04), గంగవరం జంక్షన్‌లో (05) ఏర్పాటు చేసినట్లు వివరించారు. అదేవిధంగా గంగవరం సెంటర్‌లో పోలీస్ స్టేషన్ ఎదురు రోడ్డులో 2 స్టాప్ బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, జాగ్రత్తగా వాహనాలు నడపాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని గంగవరం పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రమాదాలను నివారించేందుకు పోలీస్ శాఖతో పాటు ప్రజలు సహకరించాలని పోలీసులు కోరారు.

ప్రజల హర్షం

గంగవరం పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా గంగవరం ఎస్సై వెంకటేష్ తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని మండలప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఏడాది కాలంలో పోలీస్ స్టేషన్ పరిధిలో పలు రోడ్డు ప్రమాదాల్లో పలువురు మృతి చెందిన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని రోడ్డు భద్రత చర్యలను చేపట్టడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. పోలీస్ శాఖ చేపడుతున్న చర్యలకు అనుగుణంగా వాహనదారులు కూడా సహకరిస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# కిర్లంపూడిలో అటల్ బిహారి వాజపేయిజయంతి వేడుకలు.



**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 26:**భారత మాత ముద్దుబిడ్డ,నిజాయితీకి,నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం,అజాత శత్రువు,గొప్ప రాజనీతిజ్ఞుడు,
ఆయన పరిపాలనలో.సుపరిపాలనకు నిర్వచనాన్ని చూపిన గొప్ప వ్యక్తి, విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిన సంస్కర్త భారతరత్న'శ్రీ అటల్ బిహారి వాజపేయ్ జయంతి వేడుకలు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు శరకణం రాజబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వాజపేయి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.నాయకులకు, కార్యకర్తలకు అందరికీ స్వీట్లు పంచి జయంతి వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల ఎంపిటిసిల సమాఖ్య అధ్యక్షులు,బిజెపి నాయకులు అల్లు శివరామకృష్ణ, మండల బిజెపి మాజీ అధ్యక్షులు యాడాలి రాంబాబు, ప్రధాన కార్యదర్శులు కంటా కాశీ విశ్వనాథం, ఐ వి వి సత్యనారాయణ,కిషన్ మోర్చ మాజీ అధ్యక్షులు సింగిలిదేవి సత్తిరాజు, తామరాడ ఎంపిటిసి గోకేడ రాజబాబు, ఓబిసి అధ్యక్షుడు పెంటకోట సత్యనారాయణ, ఉపాధ్యక్షులు బుద్ధ పెద్దకాపు, కోనేటి శ్రీనివాసరావు, మాజీ ఉపాధ్యక్షులు శరకణం కన్నారావు, కార్యదర్శి భీమనాదుల వీరబాబు, అతికించెట్టి సత్యనారాయణ, మారిశెట్టి త్రిమూర్తులు, బొడ్డేటి సూరిబాబు, సోషల్ మీడియా కన్వీనర్ దాడి వెంకటేష్, రమణ, కృష్ణ, భద్రం, శివాజీ మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## గోపాలపురం గ్రామంలో కొత్త వెలుగులు

స్ట్రీట్ లైట్ల వెలుగులో సంక్రాంతి సంబరాలు



**రావులపాలెం పెన్ పవర్ డిసెంబర్ 26:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గం, రావులపాలెం మండలం గోపాలపురం గ్రామంలో గోపాలపురం సెంటర్ నుండి లాకు వరకు డివైడర్‌పై ఏర్పాటు చేసిన స్ట్రీట్ లైట్లు నిన్న రాత్రి వెలుగులు విరజిమ్మాయి.గత ప్రభుత్వంలో కొత్తపేట ఎమ్మెల్యేగా ఉన్న చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో రుడా నిధులతో సుమారు 35 లక్షల,రూ వ్యయంతో ఈ స్ట్రీట్ లైట్లు నిర్మించగా, కొన్ని అనివార్య కారణాల వల్ల అప్పట్లో లైట్లు వెలిగించలేకపోయారు.
ఇటీవల గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్లు, వైసీపీ శ్రేణులు కలిసి లైట్లను ప్రారంభించారు. లైట్లు వెలగడంతో గ్రామంలో కొత్త వెలుగు వచ్చిందని, సంక్రాంతి సంబరాలు ముందుగానే మొదలైనట్టుగా ఉందని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రజాదర్బార్ - ప్రజల సమస్యలకు తక్షణమే స్పందన

ఎమ్మెల్యే బండారు సత్యానందరావు




**రావులపాలెం పెన్ పవర్ డిసెంబర్ 26:**రావులపాడు గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ కార్యక్రమం ఘనంగా జరిగింది. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.
ప్రజాదర్బార్‌కు రావులపాడు గ్రామంతో పాటు పరిసర గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలపై ప్రజలు తమ ఫిర్యాదులు, వినతులను ఎమ్మెల్యేకు అందజేశారు. మొత్తం 445 వినతులు అందినట్లు అధికారులు వెల్లడించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రజల సమస్యలను ఓపికగా విని, పలు అంశాలను అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. మిగిలిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజల నుంచి అందిన వినతులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని, సమస్యలు పరిష్కారం కాకపోతే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
ప్రజా దర్బార్ ద్వారా ప్రజలకు ప్రభుత్వం మరింత చేరువ అవుతుందని, ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గోపాలపురంలో వంగవీటి మోహన్ రంగా వర్ధంతి

ఘన నివాళులు అర్పించిన కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి



**రావులపాలెం పెన్ పవర్ డిసెంబర్ 26:**వంగవీటి మోహన్ రంగా వర్ధంతి సందర్భంగా గోపాలపురం సెంటర్ లో ఆయన విగ్రహానికి డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ, వంగవీటి మోహన్ రంగా పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహానాయకుడని అన్నారు. సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలు నేటి తరానికి ఆదర్శమని, రంగా ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు.
అనంతరం గోపాలపురం సెంటర్ లోని డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కూడా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావును కలిసిన తెదేపా జిల్లా అధ్యక్షులు గుత్తుల సాయి



**రావులపాలెం పెన్ పవర్ డిసెంబర్ 26**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన జిల్లా అధ్యక్షులుగా నియమితులైన గుత్తుల సాయి, ప్రధాన కార్యదర్శిగా నియమితులైన గంధం పల్లంరాజు శుక్రవారం రావులపాలెం క్యాంప్ కార్యాలయంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావును మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు గుత్తుల సాయి, గంధం పల్లంరాజులకు దుశ్శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం జిల్లాలో నెలకొని ఉన్న రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన కార్యక్రమాలు, రానున్న రోజుల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై విస్తృతంగా చర్చించారు.పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని, కార్యకర్తలే పార్టీకి బలమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సూచించారు.
జిల్లా వ్యాప్తంగా
సమన్వయంతో పని చేస్తూ ప్రజల్లో పార్టీకి మరింత ఆదరణ పెంచేందుకు కృషి చేయాలని నేతలు అభిప్రాయపడ్డారు.

## టిడిపిలో కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు

అమలాపురం పార్లమెంటరీ కమిటీకి ఎన్నికైన వారికి మంత్రి వాసంశెట్టి సుభాష్ అభినందనలు



**రామచంద్రపురం, పెన్ పవర్, డిసెంబర్ 26:**తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు ఎల్లప్పుడూ తగిన గుర్తింపు, ప్రాధాన్యత ఇస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పష్టం చేశారు.రామచంద్రపురం నియోజకవర్గం నుంచి అమలాపురం పార్లమెంటరీ కమిటీలో సిర్రా సురేష్, వెంకటేశ్వరరావు గంగరాజు పార్లమెంట్ కార్యదర్శులుగా,వనుం వీరబ్రహ్మం పార్లమెంట్ అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా పార్టీ పదవులు రావడానికి కృషి చేసిన మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం శుక్రవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.రామచంద్రపురం నియోజకవర్గం నుంచి సామాజిక సమీకరణలతో పార్టీ పదవుల కోసం కృషి చేసినందుకు మంత్రికి సిర్రా సురేష్ తదితరులు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ ఇచ్చిన గౌరవాన్ని సద్వినియోగం చేసుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని, పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేస్తామని వారు పేర్కొన్నారు. ధ్నఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు, రామచంద్రపురం పట్టణ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దిగుమర్తి వీరబాబు, రామచంద్రపురం రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మందపల్లి వంశీ,ఏఎంసీ డైరెక్టర్ కండవల్లి శ్రీనివాసరావు, నియోజకవర్గ కూటమి నాయకులు,ఎమ్మార్పీఎస్ రామచంద్ర పురం రూరల్ అధ్యక్షులు ఇందాసి వెంకటస్వామి,కే.గంగవరం మండల అధ్యక్షులు పెందుర్తి కుమార్, ఎమ్మార్పీ ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### వంగవీటి మోహన్ రంగా విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన ముదునూరి



**కిర్లంపూడి, పెన్ పవర్, 26:**వంగవీటి మోహన్ రంగా వర్ధంతి సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నరసాపురం పార్లమెంటు నియోజకవర్గం పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు శుక్రవారం పాలకొల్లు పట్టణంలో ఉన్న వంగవీటి మోహన్ రంగా విగ్రహానికి పూల మాలలు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో అయనతోపాటు
పాలకొల్లు నియోజవర్గం ఇంచార్జ్ గుడాల హరి గోపాల్ (గోపి)పాలకొల్లు వైస్సార్సీపీ పట్టణం అధ్యక్షులు కోరాడ శ్రీనివాసరావు, పలువురు వైసిపి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు

నగరపాలక సంస్థ ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ



**కాకినాడ, పెన్ పవర్, డిసెంబర్ 26:**కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలోని పలు డివిజన్లలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తెలిపారు.
శుక్రవారం ఉదయం కాకినాడ నగరంలోని 19, 20, 21, 22 డివిజన్లలో కమిషనర్ సంబంధిత అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా డ్రైనేజీలను ఆక్రమించి నిర్వహిస్తున్న వ్యాపార సముదా యాలను గుర్తించి,వాటిని తొలగించాల్సిందిగా అధికారులను ఆదేశించారు.అలాగే ఆయా డివిజ న్లలో ప్రజలను నేరుగా పలకరిస్తూ శానిటేషన్ సిబ్బంది నిత్యం విధుల కు హాజరవుతున్నారా,ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నాయో వివరాలు తెలుసుకున్నారు. ఒక డివిజన్‌లో త్రాగునీటి సాంద్రత పరీక్షను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.పరదేసన్నపేటలోని చెరువును, దాని పరిసర ప్రాంతాల్లోని పార్కులను కూడా ఇన్‌చార్జ్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు తమ ప్రాంతాల్లోని సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు.
ఈ సందర్భంగా కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ, నగరంలోని పలు డివిజన్లలో పర్యటించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా గుర్తించామని తెలిపారు. ప్రజలు, స్థానిక నాయకులు సూచించిన సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. చెరువు చుట్టూ ఉన్న పార్కుల అభివృద్ధికి కూడా కృషి చేస్తామని తెలిపారు.వాటర్ ట్యాంక్ సమీపంలోని పార్కును ఆకతాయిలు, మద్యం సేవించేవారు అడ్డాగా మార్చుకున్నారని స్థానికులు ఫిర్యాదు చేయగా, పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు.పార్కుల అభివృద్ధిలో వాకర్లు, స్థానికులు కూడా సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీచరణ్, డీఈ ఆదినారాయణ, వాటర్ వర్క్స్ డీఈ లక్ష్మీనారాయణ, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు ధర్మాజీ తదితర అధికారులు పాల్గొన్నారు.

## స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా 37వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**కాజులూరు,పెన్ పవర్ డిసెంబర్ 26:**బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా 37వ వర్ధంతి సందర్భంగా కాజులూరు గ్రామంలో ఆయన విగ్రహానికి జనసేన పార్టీ సీనియర్ నాయకులు,అభిమా నులు ఘనంగానివాళు లర్పించారు.ఈ సందర్భంగా వంగవీటి మోహన్ రంగా గారి విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించిన వారిలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు అన్యం శ్రీరామ చంద్రమూర్తి, సొసైటీ ప్రెసిడెంట్ యళ్ల వెంకటరమణ,నీటి సంఘం అధ్యక్షులు యళ్ల సత్తిబాబు,ఎండోమెంట్ చైర్మన్ పులేపు వెంకటరత్నం (నాని),విద్యా కమిటీ చైర్మన్ పెంటపాటి పద్దరాజు,యళ్ల రవి,చోడిశెట్టి శీను,పడాల పాండు రంగ,బండారు సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.ఈకార్యక్రమం లో వంగవీటి మోహన్ రంగా అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని పూలమాలలు వేసి నివాళు లర్పించారు.బడుగు,బలహీన వర్గాల కోసం ఆయన చేసిన సేవలు, పోరాటాలను స్మరించు కుంటూ "జోహార్ రంగన్న జోహార్" అంటూ నినాదాలు చేశారు.

## క్రిస్మస్ వేడుకల్లో ప్రతిభకు పురస్కారం

**ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మెరిట్ స్కాలర్ షిప్**



**తాళ్లపూడి, పెన్ పవర్, డిసెంబర్ 26:**మండలంలోని పైడిమెట్ట గ్రామంలోని ఎపిఫానియా లూథరన్ దేవాలయం నందు జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పదవ తరగతిలో మెరిట్ సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారం అందించడం జరిగింది. జొన్నకూటి వెంకయ్య, జొన్నకూటి మంగమ్మ మెమోరియల్ అవార్డు పేరుతో 2011 నుండి గ్రామానికి చెందిన డా.జొన్నకూటి ప్రమోద్ కుమార్ ఈ పురస్కారాన్ని అందిస్తున్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో గ్రామానికి చెందిన శిరిగినీడి పూజ సత్యదేవ్ 590/600 మార్కులు, కొప్పాక వైష్ణవి 540/600 సాధించి ఈ పురస్కారం అందుకున్నారు. విద్యార్థులను శాలువా కప్పి, ప్రశంసా పత్రం, నగదు పురస్కారం, బైబిల్ ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పైడిమెట్ట పేరిష్ పాస్టర్ రెవ డి.సుధీర్ బాబు, గుణదల పేరిష్ పాస్టర్ రెవ జె వి అరుణ్ కుమార్, మాజీ ఎంపిపి కొప్పాక కోట్నిస్, దుర్గారావు మాస్టర్, పి సి సి పుష్పరాజు, గెద్దం రాజు తదితరులు పాల్గొన్నారు.

# వంగవీటి మోహన్ రంగా సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయి

★ డా. అడ్డాల సత్యనారాయణ

**కాకినాడ, పెన్ పవర్ డిసెంబర్ 26:**సామాన్య ప్రజల కోసం చేసిన సేవలు, సాగించిన పోరాటాల వల్ల వంగవీటి మోహన్ రంగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని డా. అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు.వంగవీటి మోహన్ రంగా వర్ధంతి సందర్భంగా స్థానిక శారదాంబ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి డా. అడ్డాల సత్యనారాయణతో పాటు స్థానిక నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా డా.అడ్డాల మాట్లాడుతూ,1980లలో రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన వంగవీటి మోహన్ రంగా ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో, ముఖ్యంగా విజయవాడ కేంద్రంగా ఒక బలమైన, ప్రజాదరణ పొందిన నాయకుడిగా గుర్తింపు పొందారని అన్నారు. సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడిన ఆయన 1988లో హత్యకు గురయ్యారని, ఆయన రాజకీయ వారసత్వాన్ని కుమారుడు వంగవీటి రాధాకృష్ణ కొనసాగిస్తున్నారని తెలిపారు.

రాజకీయాలకు అతీతంగా సామాన్య ప్రజల సమస్యలపై పోరాడిన నాయకుడిగా మోహన్ రంగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఆయన నాయకత్వం, కార్యకర్తలపై ఉన్న బలమైన పట్టు విజయవాడ రాజకీయాలను శాసించేదని అన్నారు. కులం, మతం, పార్టీ భేదాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలు ఆయనను ఆదరించారని తెలిపారు.

పేదలు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు, సాగించిన పోరాటాలే ఆయనను ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిపాయని డా. అడ్డాల సత్యనారాయణ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో బల్లంకి రాజ్ కుమార్‌తో పాటు పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## ఆదిత్య డిగ్రీ కళాశాలలో జాతీయ వినియోగదారుల దినోత్సవం ఘనంగా నిర్వహణ



**కాకినాడ, పెన్ పవర్, డిసెంబర్ 26:**కాకినాడలోని స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల కామర్స్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు మాట్లాడుతూ, సమాజంలో ప్రతి వ్యక్తి ప్రత్యక్షంగానో పరోక్షంగానో వినియోగదారుడిగా మారుతున్నారని తెలిపారు. వినియోగ దారులు అధికంగా ధనం వెచ్చించి వస్తువులు, సేవలు పొందుతున్నప్పటికీ, కొన్నిసార్లు అమ్మకందారుల మోసాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి సందర్భాల్లో వినియోగదారుల రక్షణ చట్టాలను సమర్థవంతంగా వినియోగించుకొని తమ హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు.ముఖ్య వక్తగా పాల్గొన్న కాకినాడ బార్ కౌన్సిల్‌కు చెందిన సీనియర్ న్యాయవాది జనాబ్ సయ్యద్ సాలార్ వినియోగదారుల రక్షణ చట్టాలు, వాటి అవసరం,వినియోగదారులు ఎదుర్కొనే సమస్యలు మరియు చట్టపరమైన పరిష్కార మార్గాలను సవివరంగా వివరించారు.వినియోగ దారులు తమ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉంటేనే మోసాలను నివారించ గలమని ఆయన పేర్కొన్నారు.కామర్స్ విభాగాధిపతి డాక్టర్ ఎస్.ఎ.జి. అన్సర్ అలీ మాట్లాడుతూ వినియోగదారుల హక్కులు, బాధ్యతలు, వినియోగదారుల అవగాహన ప్రాధాన్యతపై విద్యార్థులకు స్పష్టత ఇచ్చారు. వినియోగదారుల దినోత్సవం ద్వారా విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్ర మాన్ని విజయవంతంగా నిర్వహించిన కామర్స్ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్య నారాయణ,అధ్యాపకులు కె.అపర్ స్రవంతి,పి.నరసింహారావు,ఎం.రమణి, ఎస్.గుల్షన్ తదితరులు పాల్గొనగా,పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు.

## రంగా ఆశయాలు సాధిద్దాం: ఎమ్మెల్యే బొలిశెట్టి.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. డిసెంబర్ 26.**పేద ప్రజలకు అండగా నిలిచిన ఆదర్శ నేత వంగవీటి మోహన రంగా ఆశయాలను సాధించాలని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్వర్గీయ వంగవీటి మోహన రంగ 37 వర్ధంతి సందర్భంగా శుక్రవారం స్థానిక గొల్లగూడెం సెంటర్,పోలీస్ ఐలాండ్ సెంటర్ల లో ఉన్న వంగవీటి మోహన రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన వద్దకు ఏదైనా సహాయం కోసం వచ్చిన వారి కులం,మతం, ప్రాంతం ఏమీ చూడకుండా తక్షణమే వారి సమస్యలను పరిష్కరించి పేద ప్రజలకు పెన్నిధిగా నిలిచారని అన్నారు. రాజకీయ నాయకులకు ఆదర్శవంతమైన నేతగా వంగవీటి మోహన రంగా సుస్థిర స్థానం సంపాదించారని అన్నారు. నిరంతరం బలహీనవర్గాల ప్రజల కోసం కృషి చేస్తూ వారి కోసం పోరాడుతూ ప్రాణాలు అర్పించిన మహానాయకుడు మోహన్ రంగ అని ఆయన అన్నారు. రంగా చూపిన మార్గం అనుసరిస్తూ ప్రజలకు సేవ చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలోబిజెపి తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇంచార్జి ఈతకోట తాతాజీ, జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు, జన సైనికులు మాకా శ్రీనివాస్, పుల్లా బాబి, మెరుగు రాజు గోపాల్,పాలూరి వెంకటేశ్వరరావు, పై బోయిన వెంకటరామయ్య, రామ లక్ష్మణ్, ఎగ్గిన నాగబాబు బొడ్డు సాయి, వంగవీటి మోహన్రంగా అభిమానులు కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ప్రజల హక్కుల కోసం, అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం నిరంతరం పోరాడిన ధీరుడు వంగవీటి రంగా... కొట్టు నాగు.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. డిసెంబర్ 25.**రాజకీయాల్లో విలువలు, ధైర్యం, నిబద్ధతలకు ప్రతికగా నిలిచిన నాయకుడు వంగవీటి మోహన్ రంగా అని వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ కొట్టు నాగు తెలిపారు. శుక్రవారం ఉదయం వంగవీటి మోహన్రంగా 37వ వర్ధంతి సందర్భంగా వంగవీటి మోహన్ రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొట్టు నాగు మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో ఒక చెరగని ముద్ర వేసిన ప్రజా నాయకుడు, ఆయన మరణించి దశాబ్దాలు గడుస్తున్నా, నేటికీ ఆయన పేరు వింటే తెలుగు రాష్ట్రాల్లో ఒక రకమైన అభిమానం ఉప్పొంగుతాయి. రాజకీయాలను శాసించిన అతికొద్ది మంది నాయకులలో వంగవీటి మోహన రంగా ఒకరుఅన్నారు. ఆయన కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, లక్షలాది మంది సామాన్యులకు, పేదలకు ఒక భరోసా. అందుకే ఆయనను ప్రజలు “పేదల పెన్నిధి” అని పిలుచుకుంటారు.ఈ కార్యక్రమం లో కట్టా నాగరాజు, మేరుగు రాజగోపాల్, బొద్దాని శ్రీను, కనుపూరి ఉదయ్ భాస్కర్, చామన సూర్యచంద్రావు,ఆరిమిల్లి రవి, సబ్బతి గోపి, అభి, మరియు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మహనీయుల దేశభక్తి, త్యాగనిరాతిని స్ఫూర్తి గా తీసుకోవాలి..........

వీర బాలల దినోత్సవ%శీ% లో నేతల పిలుపు..



**తాడేపల్లిగూడెం,పెన్ పవర్. డిసెంబర్ 26:**
దేశం కోసం జాతి కోసం మహనీయులు చేసిన త్యాగాలను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు వీరబాల దివస్ కార్యక్రమం శుక్రవారం తాడేపల్లిగూడెం వాసవి జిఎంఆర్ కళాశాలలో జరిగింది. కార్యక్రమానికి బిజెపి పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు ప్రసాద్ మాట్లాడుతూ చరిత్ర పుటల్లో ఎంతోమంది భరతమాత స్వేచ్ఛ కోసం సాంస్కృతి పరిరక్షణ కోసం ప్రాణ త్యాగాలు చేశారని పేర్కొన్నారు. అటువంటి మహనీయుల చరిత్రను మరుగుపరిచి దేశంలో దుర్మార్గపు పాలను కొనసాగించిన పాలకుల చరిత్రలను ఘనంగా చిత్రీకరించారని తద్వారా ప్రజలను తప్పుదారి పట్టించారని దుయ్యబట్టారు. అతి పిన్న వయసులోనే దేశం కోసం జాతి కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేసిన సిక్కుల పదో గురువు గురు గోవింద్ సింగ్ కుమారులైన బాబాజోరవర్ సింగ్, బాబా ఫతే సింగ్ సోదరుల ధైర్య సాహసాలు, త్యాగనిరతని నేటి తరానికి తెలియ చెప్పాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆకాంక్షించారన్నారు. ఆ మేరకు పాఠశాలల్లో కళాశాల విద్యార్థులకు వీరి చరిత్రను చెలి చెప్పే విధంగా వీరబాల దివస్ కార్యక్రమాన్ని నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది అన్నారు. ప్రతి ఒక్కరు వారి త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బిజెపి నియోజకవర్గ బాధ్యులు ఈతకోట తాతాజీ మాట్లాడుతూ మొగులూరు ముస్లిం రాజులు ఆంగ్లేయుల పరిపాలన భారతదేశ%శీ% లో సంపద దోపిడి, సామాజిక విధ్వంసం కొనసాగిందన్నారు. హిందువుల ను మోసపోతు కోసి మొగలను ముస్లిం రాజులు బలవంతంగా మతమార్పిడి చేయించారని అన్నారు. 17వ శతాబ్దంలో సిక్కుల పదో గురువైన గురు గోవింద్ సింగ్ ఔరంగజేబు అంటే దుర్మార్గపు పాలకులపై పోరాటం సాగిస్తున్నారు. గురు గోవింద్ సింగ్ కోటను పరివారాన్ని ముట్టడించిన ఔరంగజేబు సైన్యం వారిని బయటికి రానివ్వకుండా ఆహార%శీ% అందకుండా చేసి వారిని ప్రజలకు హాని చేయబోమని నమ్మించి చిన్నారి కుమారులతో సహా బయటికి రప్పించారన్నారు. చిన్నారులైన బాబా బా బోరవర్ సింగ్, ఫతేసింగ్ లను హింసించారన్నారు. అయినప్పటికీ ఆ చిన్నారులు చలించకుండా సజీవ సమాధి అయ్యారని వివరించారు. భావి పౌరులు మనదేశ వీరులు త్యాగమూర్తుల చరిత్రను తెలుసుకొని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోట రాంబాబు మాట్లాడుతూ దేశం కోసం హైందవ సమాజం కోసం 17వ శతాబ్దంలో ఇద్దరు చిన్నారులు ధైర్యసాహసాలతో ప్రాణత్యాగం చేయడం మరువరానిదన్నారు. గురు గోవింద్ సింగ్ కుమార్తైన జోలావరసింగ్, ఫతేసింగిల సాహసం, త్యాగం చిరుస్థాయిగా చరిత్రలో నిలిచిపోతుంది అన్నారు. బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర మాజీ కార్యదర్శి గట్టిం మాణిక్యాలరావు మాట్లాడుతూ మొఘలులు, ముస్లిం రాజులు, ఆంగ్లేయుల పరిపాలనలో ప్రజలు హింసకు గురయ్యారని, ఎంతోమంది దేశం కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా త్యాగం చేశారని తెలిపారు. 17వ సిక్కుల మత పదోమత గురువు గురు గోవింద్ సింగ్ కుమారులు బాబా జోహార్ సింగ్, బాబా ఫతేసింగ్ లు దేశం కోసం జాతి కోసం తన ప్రాణాలను చిరునవ్వుతో త్యాగం చేశారని వివరించారు. త్యాగమూర్తుల నిలుపుమాన దేశభక్తిని స్ఫూర్తిని నేటితరం ఆదర్శంగా తీసుకొని భావితరాలకు అందించాలని విజ్ఞప్తి చేశారు. బిజెపి నాయకురాలు, మాజీ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు కుమార్తె సింధు పైడికొండల మాట్లాడుతూ భావి పౌరుల్లో త్యాగమూర్తుల త్యాగనిరతని, ఉత్తమ వ్యక్తి నిర్మాణం కోసం వీర బాల దివస్ కార్యక్రమం ప్రత్యేకంగా కళాశాలలో పాఠశాలలో నిర్వహించాలని ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాలు ఇచ్చారన్నారు. మనదేశ స్వాతంత్రానికి ముందు ఎంతోమంది మొఘలులు, ముస్లిం, రాజులు, ఆంగ్లేయులు దేశంలో విచ్ఛిన్నకర పరిపాలన సాగించారన్నారు. ఎంతోమంది దేశ స్వాతంత్రం కోసం ప్రాణత్యాగం చేశారన్నారు. సిక్కులు మత గురువు గురు గోవింద్ సింగ్ కుమారులు జోరావర్ సింగ్, ఫతేసింగ్ లు దేశం కోసం జాతి కోసం ధైర్య సాహసాలు ప్రదర్శించి ప్రలోభాలకు లోను కాకుండా చిరునవ్వుతో ప్రాణాలు త్యాగం చేశారన్నారు. వారి త్యాగనిరతి అందరికీ ఆదర్శం అని నివాళులర్పించారు. బిజెపి పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ మొఘల్, ముస్లిం రాజులు, బ్రిటిష్ వారి విధ్వంసక దుర్మార్గపు పరిపాలన గురించి వాస్తవాలు మరుగుపరిచి వారిని ఉత్తమ పరిపాలకులు గా చరిత్రలో పాఠ్యపుస్తకాల్లో పేర్కొనడం దారుణమన్నారు. పాఠ్యాంశాలను సవరించి దేశం కోసం త్యాగాలు చేసిన నిజమైన పోరాటయోధుల చరిత్రల ను పాఠ్యాంశాల్లో చేర్చేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నేటితరం విద్యార్థులు యువత జోలావర్ సింగ్, ఫతే సింగ్ వంటి చిన్నారుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. బిజెపి పట్టణ మాజీ ప్రధాని కార్యదర్శి పాటే నాగేశ్వరరావు, ఓబిసి మోర్చా సోషల్ మీడియా ఇన్చార్జి ఇమ్మంది బెనర్జీ వాసవి జిఎంఆర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు కిషోర్ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా బాబా జోలావర్ సింగ్ ల చిత్రపటాలకు నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచుమర్తి నాగేశ్వరరావు, గూడెం రూరల్ మండలం అధ్యక్షులు సమయమంతుల కాశి,పట్టణ ప్రధాన కార్యదర్శి చిట్యాల రాంబాబు, పట్టణ ఉపాధ్యక్షులు చెరుకూరి గంగాధర,ఆత్మ నిర్భర్ భారత్ కో కన్వీనర్ రామ్ గాని సత్యనారాయణ, రూరల్ ప్రధాన కార్యదర్శి కొల్లి రాజశేఖర్, పెంటపాడు మండల ప్రధాన కార్యదర్శి ఆరాధ్యుల అంజి, ఉపాధ్యక్షులు డి శ్రీనివాస్, చెరుకూరి గంగాధరరావు, ప్రధాన కార్యదర్శి కావ్య రెడ్డి, కార్యదర్సులు కసిరెడ్డి నాగ దుర్గ, అయినపర్తిశ్రీనివాస్, తుమరాడ చిన్న, ఉపాధ్యక్షులు లచ్చిరెడ్డి సత్యనారాయణ, ఎస్సీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఆర్ వి ఎల్ నారాయణ, యువ మోర్చా పట్టణ ఉపాధ్యక్షులు కంచర్ల రాజా తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోపాటు క్రీడలకు జాయ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రాధాన్యత



**కాకినాడ పెన్ పవర్,డిసెంబర్ 26:**విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి జాయ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కృషి చేస్తోందని పాఠశాల కరస్పాండెంట్ గుత్తుల సుశీల, పేరెంట్ అసోసియేషన్ అధ్యక్షులు సాపే సుధాకర్ తెలిపారు.కాకినాడ సురేష్ నగర్‌లోని జాయ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో మూడవ తరగతి చదువుతున్న కంకటాల నిహారిక క్రీడల్లో ప్రతిభ కనబరుస్తూ జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించడం తో ఆమెను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రీడల ద్వారా జిల్లా,రాష్ట్ర,జాతీయ స్థాయిలో నిహారిక మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. నిహారిక చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణిస్తున్న విద్యార్థినిగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఇటీవల విశాఖపట్నంలో నిర్వహించిన జాతీయ స్కేటింగ్ రింగ్ పోటీల్లో దేశవ్యాప్తంగా 21 రాష్ట్రాల నుంచి క్రీడాకారులు పాల్గొనగా, 6 నుండి 8 ఏళ్ల వయో విభాగంలో నిహారిక జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిందని తెలిపారు. అలాగే తూర్పుగోదావరి జిల్లా స్పోర్ట్స్ అసోసియేషన్,కాకినాడ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో కూడా జాతీయ స్థాయిలో మెడల్ సాధించినట్లు పేర్కొన్నారు.నిహారికకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నిహారిక తల్లిదండ్రులు కంకటాల సతీష్,శ్రీప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో ఏపీకి నెంబర్ వన్ ర్యాంక్

★ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్



**జీలుగుమిల్లి, పెన్ పవర్, డిసెంబర్ 26:** రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో జల్ సంచయ్ జాన్ బాగీదరి ర్యాంకుల్లో జాతీయస్థాయిలో ఆంధ్రప్రదేశ్ మొదటి ర్యాంకు రావడం హర్షించదగ్గ విషయమని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ అన్నారు .శుక్రవారం జీలుగుమిల్లిలో జి ఆర్ కె గెస్ట్ హౌస్ వద్ద మాట్లాడుతూ గత ఏడాదిన్నర కాలంలో ఎన్ డి ఏ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర చర్యలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఈ ర్యాంకును ప్రకటించిందని అన్నారు. వర్షపు నీటి పరిరక్షణ, నిరుపయోగ భూములు తగ్గింపు, వ్యవసాయ భూములు విస్తీర్ణం పెంపు, ఉద్యానవన పంటలకు ప్రోత్సాహం, నీటి కుంటల నిర్మాణం వంటి చర్యలు, నీటి భద్రతకు బలమైన పునాది వేసేయని అన్నారు నీటి పరిరక్షణకు నిరంతరంగా చర్యలు చేపడుతూ ఉండడం వలన జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచిందని అన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్, పోలవరం ఎమ్మెల్యే చిరి బాలరాజు ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధి పదములో నడుస్తుందని అన్నారు.

## యేసుక్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి ఆచరణీయం.

-కిర్లంపూడి మాజీ సొసైటీ అధ్యక్షులు చదలవాడ బాబి.



**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 26:**యేసుక్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి ఆచరణీయమని కిర్లంపూడి సొసైటీ మాజీ అధ్యక్షులు చదలవాడ బాబి అన్నారు. కిర్లంపూడి మండలం, జగపతినగరం గ్రామంలో ఉన్న డివైన్స్ ప్లేయర్ చర్చ్ లో,పాస్టర్ రాజ్ పాల్, సంఘ సభ్యులు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కిర్లంపూడి మాజీ సొసైటీ అధ్యక్షులు చదలవాడ బాబి, జనసేన నాయకులు దాడి చినబుజ్జి, యల్లపు దొరబాబు, గంధం ప్రభాకర్, చిక్కాల కల్కి భగవాన్, నాగబోయిన శివ, బొండా నందిబాబు, సలగాల చక్రధర్, జగపతినగరం శ్రీను , డివైన్స్ ప్లేయర్ చర్చ్ సంఘ సభ్యులు,బాబి మిత్రబృందం పాల్గొన్నారు.

## ఈనెల 27, 28 తేదీలలో ఆర్ఎంసి గ్రాండ్ కార్నివాల్

కమిషనర్ రాహుల్ మీనా

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 26**
నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 27, 28 తేదీలలో గ్రాండ్ కార్నివాల్ ఏర్పాటు చేయడం జరిగిందని కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. నగర ప్రజలు కుటుంబ సమేతంగా విచ్చేసి ఆనందిం చేలా “ఫుడ్ మ్యూజిక్ – ఫన్” థీమ్ తో సుబ్రహ్మణ్య మధ్యాహ్నంలో ఈ వేడుకలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రెండు రోజుల పాటు జరుగు కార్నివాల్ లో ప్రజల ఆటవిడుపు కోసం మ్యూజికల్ ఈవెంట్స్, ఫుడ్ స్టాల్స్, గేమ్స్, సెల్ఫీ బూత్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ వేడుకలకు ఎటువంటి ఎంట్రీ ఫీజు చెల్లించనవసరం లేదని.. కావున నగర ప్రజలు పాల్గొనవలసినదిగా కోరారు.

# వర్గ దోపిడీ ఉన్నంతకాలం కమ్యూనిస్టులు ఉంటారు

- రాజ్యాంగాన్ని, దేశాన్ని కాపాడుకోవాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు



**కాకినాడ/సామర్లకోట, పెన్ పవర్ డిసెంబర్ 26:**వర్గ దోపిడీ కొనసాగుతున్నంతకాలం కమ్యూనిస్టు ఉద్యమం కొనసాగుతుందని,రాజ్యాంగాన్ని,దేశాన్ని కాపాడుకోవడం కోసం లౌకిక, ప్రజాస్వామ్య శక్తులను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు స్పష్టం చేశారు.సీపీఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా కాకినాడ జిల్లా సామర్లకోటలో శుక్రవారం ఘనంగా నిర్వహించిన ప్రజా ప్రదర్శన, బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఉదయం 11 గంటలకు స్థానిక మెహర్ కాపెక్స్ సెంటర్ నుంచి ప్రారంభమైన ప్రజా ప్రదర్శన మెయిన్ రోడ్డు మీదుగా సీపీఐ కార్యాలయానికి చేరుకుంది.అక్కడ పార్టీ సీనియర్ నాయకులు చెరుకూరి సుబ్బారావు మాస్టర్ సీపీఐ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం పార్టీ కార్యాలయ పునర్ని ర్మాణ ఫలకాన్ని తాటిపాక మధు ఆవిష్కరించారు.అనంతరం జరిగిన బహిరంగ సభకు పట్టణ కార్యదర్శి పి. సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ, భారతదేశం ప్రస్తుతం తీవ్ర సంక్షోభ పరిస్థితుల్లో ఉందని, కేంద్రంలో మతతత్వ శక్తులు అధికారాన్ని హస్తగతం చేసుకొని అంబేద్కర్ సహా మహానీయులు అందించిన రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తున్నాయని తీవ్ర విమర్శలు చేశారు. లౌకిక, ప్రజాస్వామ్య, సంక్షేమ దేశాన్ని మతతత్వ, ఫాసిస్టు దేశంగా మార్చడమే వారి లక్ష్యమని ఆరోపించారు. రాజ్యాంగం నుంచి సెక్యులరిజం పదాన్ని తొలగించాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.రాజ్యాంగం ఆధారంగా ఏర్పడిన లౌకిక, ప్రజాస్వా మ్య, ఫెడరల్ వ్యవస్థలు మతతత్వ ఫాసిస్టు శక్తుల దాడికి గురవుతున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని, దేశాన్ని కాపాడే బాధ్యత వామపక్ష, లౌకిక, ప్రజాస్వామ్య శక్తులపై ఉందని అన్నారు.కుల,మత రహిత సోషలిస్టు సమాజ నిర్మాణమే కమ్యూనిస్టుల లక్ష్యమని,మెరుగైన భారతదేశం కోసం నిరంతరం పోరాడుతామని ఉదాటించారు. సామర్లకోట సీపీఐ పార్టీ కార్యాలయం విప్లవ పోరాటాలకు నిలయమని,ఇది రాజకీయ పాఠశాలగా మారాలని అన్నారు.కమ్యూనిజం ఒక సిద్ధాంతమే కాకుండా జీవన విధానం, సంస్క ృతి, మానవతావాదమని మధు పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా యుద్ధ వాతావరణం, ఆర్థిక సంక్షోభం నెలకొన్నాయని, పెట్టుబడిదారీ వ్యవస్థ దోపిడీ వల్ల నిరుద్యోగం, ప్రజల కష్టాలు పెరుగుతున్నాయని తెలిపారు. ప్రపంచంలో పలుచోట్ల కమ్యూనిస్టులు అధికారంలోకి వస్తున్నారని,నేపాల్, శ్రీలంకలో కమ్యూనిస్టు సానుభూతి శక్తులు అధికారంలోకి వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. సీపీఐ వందేళ్ల పోరాట వారసత్వాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సభలో సీపీఐ జిల్లా కార్యదర్శి కె. బోడకొండ, సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు పప్పు ఆదినారాయణ, శాఖ రామక ృష?, అన్నవరం,బొబ్బిలి శ్రీను,పార్టీ సీనియర్ నాయకులు చింతపల్లి సుబ్బారావు, కట్ట సత్యనారాయణ,ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వై.బాబు,ఏఐఎస్ఎఫ్ నాయకులు నాని స్టాలిన్, మునిసిపల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నంద కిషోర్,బొత్స శ్రీనివాస,లక్ష్మీనారాయణ, రైల్వే హమాలీ వెంకటేశ్వరావు,జట్ల రామక ృష?,సెక్యూరిటీ మధు, అనిల్, మహిళా సమాఖ్య అరుణ, ప్రజానాట్య మండలి మడగల రమణ,అర్జున్ తదితరులు పాల్గొన్నారు.సభ అనంతరం పార్టీ సీనియర్ నాయకులను ఘనంగా సన్మానించారు.

## పోలవరం జిల్లాలో పోలవరం షెడ్యూల్డ్ ప్రాంతలను విలీనం చేయాలి

- భారత్ ఆదివాసీ పార్టీ డిమాండ్

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,డిసెంబర్ 26:**నూతనంగా ఏర్పాటు చేయనున్న పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గానికి చెందిన షెడ్యూల్డ్ ప్రాంతాలను పూర్తిగా విలీనం చేయాలని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు ప్రభుత్వాన్ని కోరారు.ఈ మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి ఈ -- మెయిల్ పంపినట్లు ఆయన తెలిపారు. పరిపాలన సౌలభ్యం, షెడ్యూల్డ్ ప్రాంతాల సమగ్ర అభివ ృద్ధి లక్ష్యంగా రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లాను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసినట్లు గుర్తు చేశారు.అయితే పోలవరం జిల్లాలో భాగంగా పోలవరం నియోజకవర్గానికి చెందిన కుక్కునూరు, వేలేరుపాడు, జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం, పోలవరం మండలాల్లోని ఏజెన్సీ ప్రాంతాలు, అలాగే టీ. నర్సాపురం, కొయ్యలగూడెం, గోపాలపురం మండలాల్లోని గిరిజన గ్రామాలను పోలవరం జిల్లాలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు.ఇంతకుముందు 2015లో జంగారెడ్డిగూడెంలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులైన ఆదివాసీలందరూ ఒకే జిల్లాలో ఉండేలా రంపచోడవరం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలనే అభిప్రాయం వ్యక్తమైందని ఆయన గుర్తు చేశారు.ఏజెన్సీ ప్రాంతాల్లో అమల్లో ఉన్న భూ చట్టాలు, పంచాయతీరాజ్ చట్టాలు, అటవీ హక్కుల చట్టాలు మైదాన ప్రాంతాలకు భిన్నంగా ఉన్నందున, ఈ ప్రత్యేక చట్టాల పరిధిలో ఉన్న ఏజెన్సీ ప్రాంతాలను ఒకే జిల్లాగా ఏర్పాటు చేస్తే పరిపాలన మరింత సులభమవుతుందని తెలిపారు. దీనివల్ల అధికారులకు, ప్రజలకు సమన్వయం పెరిగి ఏజెన్సీ ప్రాంతం వేగంగా అభివ ృద్ధి చెందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన ఎస్టీ నిర్వాసిత కుటుంబాలన్నింటినీ ఒకే జిల్లాలో ఉంచితే, ప్రభుత్వం అందించే ప్రత్యేక సదుపాయాలు నేరుగా ఆదివాసీ ప్రజలకు చేరుతాయని, తద్వారా వారి జీవన స్థాయి మెరుగుపడుతుందని తెలిపారు.
కావున నూతనంగా ఏర్పాటు చేస్తున్న పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గానికి చెందిన షెడ్యూల్డ్ ఏరియా మండలాలు, గిరిజన గ్రామాలను తప్పనిసరిగా విలీనం చేయాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు.

## పెద్దేవంలో రంగా వర్ధంతి



**తాళ్లపూడి, పెన్ పవర్, డిసెంబర్ 26:**
మండలంలోని పెద్దేవం గ్రామంలో వంగవీటి మోహన్ రంగా 37వ వర్ధంతి సందర్భంగా పార్టీలకతీతంగా రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాపు జేఏసీ మెంబర్ తోట రామక ృష? మాట్లాడుతూ రంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా ప్రజల తరపున పోరాడిన పోరాట యోధుడు అని అన్నారు. రంగా అందరివాడని చెప్పారు. నామన చిన్న బూరయ్య, నామన బుల్లిరాజు, గెడ్డం గాంధీ, ముప్పనపల్లి వీరబాబు, సిద్ధంశెట్టి స్వామి నాయుడు, గండేపల్లి శ్రీహరి, గంగిరాజు దివాకర్, బాధనాల రామసూర్య, గెడ్డం దొరబాబు, నాగిరెడ్డి చిన్న మణి, కోడి పవన్, గుండెపల్లి సురేంద్ర, పెండ్యాల వెంకట ముత్యం తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## ప్రజా పోరాట యోధుడు వంగవీటి రంగా వర్ధంతి



**అంబాజీపేట, పెన్ పవర్, డిసెంబర్ 26**
ప్రజా పోరాటంలో అసువులు బాసిన పోరాట యోధుడు వంగవీటి మోహనరంగాను నేటితరం రాజకీయ నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో తనదైన ముద్ర వేసుకుని, పేదల పాలిట పెన్నిధిగా నిలిచిన మోహనరంగా ఆదర్శనీయుడని పలువురు నాయకులు అన్నారు. వంగవీటి రంగా 37వ వర్ధంతిని అంబాజీపేటలో మండలంలో శుక్రవారం నిర్వహించారు. అంబాజీపేట జెడ్పీ హైస్కూల్ ఎదురుగా ఉన్న రంగా
విగ్రహానికి పలు పార్టీల నాయకులు,అభిమానులు, యువకులు పూలమాలలు వేసి,నివాళ్ళర్పించారు. మాచవరంలో కాపు యువత ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో మోహన్ రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాచవరం సర్పంచి నాగాబత్తుల శాంతకుమారి,నియోజవర్గ టిడిపి కో-కన్వీనర్ దాసరి వీర వెంకట సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాచవరపు శివన్నారాయణ, కూటమి నాయకులు కొర్లపాటి గోపి, మైపాల తాతాజీ,గూడాల ఫణి, వీరా సతీష్,యనమదల రాజబాబు,నాగాబత్తుల వెంకట సుబ్బారావు,ఉందుర్తి నాగబాబు,కొప్పినీడి ఈశ్వరరావు,పడుచూరి సుబ్బారావు, పెచ్చెట్టి చినబాబు,కొర్లపాటి నాని తదితరులు పాల్గొన్నారు.

## వానపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో రెండు డెంగ్యూ కేసులు నమోదు




**కొత్తపేట,పెన్ పవర్,డిసెంబర్26:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలంలో ఉన్న వానపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని వానపల్లి గ్రామం,బిళ్లకుర్రు గ్రామంలో ఈమద్యనే డెంగ్యూ కేసులు నమోదు కావడంతో జిల్లా మలేరియా అధికారి నక్కా వెంకటేశ్వరరావు శుక్రవారం వారిని పరామర్శించారు. బాధితులఆరోగ్య పరిస్థితి తెలుసుకుని,వారి ఇంటి పరిసర ప్రాంతాల్లో దోమల అభివ ృద్ధికి దారితీసే నీటి నిల్వలు, మురికికి సంబంధించిన అంశాలను పరిశీలించారు. పంచాయతీ సిబ్బంది నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులు, అబేట్ స్ప్రేయింగ్ వంటి దోమల నిర్మూలన చర్యలను గ్రామ సెక్రటరీతో ఆరాతీసి ఆ పని క్రమాన్ని పరిశీలించారు.అధికారి మాట్లాడుతూఇంటి ఇంటికీ సర్వే చేసి, నీటి నిల్వలు లేకుండా ప్రజల్లో అవగాహన పెంపొందించడం అత్యవసరం అని తెలిపారు."ప్రజలు ఫ్రైడే డ్రై డేను కట్టుదిట్టంగా పాటిస్తే దోమల ఉత్పత్తిని గణనీయంగా తగ్గించవచ్చు. దోమ కాటుతో వ్యాపించే డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా, ఫైలేరియా, మెదడు వాపు వంటి అనేక అంటువ్యాధులను నివారించవచ్చు" అని పేర్కొన్నారు. పారిశుద్ధ్యాన్ని శాశ్వత అలవాటుగా మార్చుకుని, ఇళ్ల చుట్టుపక్కల చెత్త, నీటి నిల్వలు, గుంతలను తొలగించడం గ్రామ ఆరోగ్య భద్రతకు కీలకమని సూచించారు. గ్రామంలో దోమల నిర్మూలన చర్యలపై ప్రజలకు నిరంతరం అవగాహన కల్పించాలని ఆరోగ్య సిబ్బందికి సూచనలు ఇచ్చారు.ఈకార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ఎస్.రాజబాబు,ఐ.
శ్రీనివాసరావు,ఎమ్.ఎల్.హెచ్.పి లు,ఏ.ఎన్.యమ్ లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇల్లు కాలీ రోడ్డు పడ్డ కుటుంబానికి ఆసరా



**రౌతులపూడి పెన్ పవర్ డిసెంబర్ 26** . స్థానిక రౌతులపూడి గ్రామం సినిమా సెంటర్ సమీపాన నిరుపేద కుటుంబానికీ చెందిన జోళ్ళు కుట్టుకునే షాపు శుక్రవారం అగ్నికి ఆహుతై సర్వం బూడిదైనది. సంగతి తెలుసుకున్న వెంటనే నిరుపేద ఆపదలో ఆదుకునే సహాయ హ ృదయలైన గోపి డాక్టర్ భార్య అయిన గంటా శ్రీలక్ష్మి కట్టుబట్టలతో రోడ్డున పడిన మోర్త వాణీ కుటుంబాని ఆదుకోవాలనే ఆశయంతో తన వంతు సహాయంగా 5000 నగదును బాధిత కుటుంబానికి సహాయార్థం అందజేశారు. గ్రామ, మండల స్థాయిలో ఏ నిరుపేద కుటుంబానికి ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ వెంటనే స్పందించి వారిని ఆదుకుని, ధైర్యం చెప్పి సహాయం చేసే సహాయ హ ృదయలైన డాక్టర్ గంటా గోపి శ్రీలక్ష్మి లను మండల ప్రజానీకం యావత్తు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వందరోజుల ప్రణాళికతో ఉత్తీం త. శాతం పెంచాలి-డీఈఓ నాగేశ్వరరావు..

**అంబాజీపేట, ,పెన్ పవర్, డిసెంబర్ 26,**వందరోజుల ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలని
పదవ తరగతి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర?త శాతం పెంచాలని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా విద్యాశాఖాధికారి పి నాగేశ్వరరావు అన్నారు.అంబాజీపేట జెడ్పీ హైస్కూల్ లో శుక్రవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాను విద్యా పరంగా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపే బాధ్యత ఆయా మండలాల ఎంఈఓలు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులదేనఅన్నారు.
గత ఏడాది పది పరీక్షలకు సంబంధించి రాష్ట్రంలో జిల్లా రెండవ స్థానంలో నిలిచిందన్నారు. రాబోవు పరీక్షల్లో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించి జిల్లాను రాష్ట్ర స్థాయిలో మొదటి స్థాయిలో నిలపాలన్నారు. పదో తరగతి పరీక్షలకు సిద్ధమైన విద్యార్థులకు ఈ నెల 6 నుంచి ప్రారంభమైన వంద రోజుల ప్రణాళిక, కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించామన్నారు. నూటికి నూరు శాతం ఉత్తీర?త సాధించాలని, ఆ దిశగా ఉపాధ్యాయులు వంద రోజుల ప్రణాళికను అమలు చేయాలన్నారు. విద్యలో వెనకబడిన విద్యార్ధులను గుర్తించి వారిని ఉత్తమ విద్యార్థిగా మారేలా చూడాలన్నారు. ప్రతీ రోజు సబ్జెక్ట్ వారీగా ప్రశ్నపత్రాలను నిర్వహించి, అదే రోజున మూల్యాంకనం చేసి వాటి ఫలితాల ఆధారంగా ఆన్లైన్ చేయాలన్నారు. పాఠశాలకు హాజరుకాని పదవ తరగతి విద్యార్థులను గుర్తించి వారి తల్లితండ్రులతో చర్చించి పాఠశాలకు వచ్చేలా చూడాలన్నారు. వంద రోజుల ప్రణాళికల్లో ఆ విద్యార్థులు పాల్గొనేలా చూడాలన్నారు. అంతకుముందు తొలుత సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయుల పనితీరుని సమీక్షించారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ ఇంచార్జ్ డీవైఈఓ కాండ్రేగుల వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కిడ్నీ వ్యాధి బాధితునికి రూ.10 వేల ఆర్థిక సహాయం

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



**రామచంద్రపురం, పెన్ పవర్, డిసెంబర్ 26:**కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు.కాజులూరు మండలం ఉప్పుమిల్లి గ్రామానికి చెందిన కమ్మసత్తి ప్రసాద్ గత కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. ఆయన ఆర్థిక పరిస్థితిని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మంత్రి సుభాష్ శుక్రవారం ప్రసాద్‌కు రూ.10 వేల చెక్కును అందజేశారు.అదేవిధంగా మెరుగైన వైద్య సేవల కోసం ప్రసాద్‌ను కాకినాడ ఆసుపత్రికి పంపించి అవసరమైన వైద్య సేవలు అందేలా సహకరించారు. ఆర్థిక సహాయంతో పాటు వైద్య సేవలు అందేలా సహాయం చేసిన మంత్రి సుభాష్‌కు ప్రసాద్ కుటుంబ సభ్యులు,కూటమి పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రేస్ మందిర్ లో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, డిసెంబర్ 26 :** క్రీస్తు జననం మానవాళికి శుభ పరిణామమని గ్రేస్ మందిర్ వ్యవస్థాపకులు బి ఎజ్రా శాస్త్రి అన్నారు . గురువారం క్రిస్టమస్ పర్వదినాన్ని జీలుగుమిల్లి, పి రాజవరం గ్రేస్ మందిర్లో ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోటి వారి పట్ల ప్రేమ, దయా ,కరుణ చూపించాలని క్రీస్తు సూచించారని తెలిపారు. చర్చిలను అందంగా విద్యుత్ కాంతులతో అలంకరించారు. మహిళలు ,చిన్నారులు క్రీస్తు గీతాలాపనలు విశేషంగా ఆకట్టుకున్నాయి .పి రాజవరం గ్రామంలో గ్రేస్ మందిర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు, భారీ అన్న సామ్రాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరభత్తుల ధనంజయ, బూరుగుపల్లి మహేష్ ,గారపాటి వెంకటరావు, నాగరాజు ,దుర్గ ప్రసాద్ తదితర సంఘస్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతర ప్రజా దర్బార్

ఎంపీ కార్యాలయ ఇంచార్జ్ మేకా లక్ష్మణమూర్తి



**కాకినాడ పెన్ పవర్ డిసెంబర్ 26:**ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం అందించడమే ధ్యేయంగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఆదేశాల మేరకు ప్రతి వారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన కార్యాలయ ఇంచార్జ్ మేకా లక్ష్మణమూర్తి తెలిపారు.శుక్రవారం నిర్వహించిన 36వ వారం ప్రజా దర్బార్‌కు కాకినాడ జిల్లా నలుమూలలతో పాటు పలు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను అర్జీల రూపంలో సమర్పించారు.ఇల్లు పట్టాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, వ ృద్ధాప్య పింఛన్లు, దివ్యాంగుల పెన్షన్లు, దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, సీఎంఆర్‌ఎఫ్, చంద్రన్న బీమా తదితర అంశాలపై ప్రజలు తమ సమస్యలను వివరించారు. పెద్దాపురం నియోజవర్గం, పెద్దాపురం మండలం జి.రాగంపేట గ్రామంలోని భాస్కర కాలనీకి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో ప్రజా దర్బార్‌కు హాజరై, దేవదాయ ధర్మదాయ శాఖకు చెందిన భూమిలో నివసిస్తున్న తమకు ఇల్లు పట్టాలు మంజూరు చేయాలని ప్రత్యేకంగా అర్జీ సమర్పించారు.ఈ సందర్భంగా మేకా లక్ష్మణమూర్తి మాట్లాడుతూ, ప్రజల్లో నమ్మకం పెంపొందించే విధంగా ప్రజా దర్బార్‌ను నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను సంబంధిత శాఖలకు పంపించి, పరిష్కార దిశగా కార్యాలయ సిబ్బంది నిరంతర పర్యవేక్షణతో చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ముఖ్యంగా ఇల్లు పట్టాల సమస్యను అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.జి.రాగంపేట గ్రామ మహిళలు సమర్పించిన అర్జీపై స్పందిస్తూ,ఈ అంశంపై స్థానిక ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప సానుకూలంగా ఉన్నారని తెలిపారు. ఇప్పటికే భాస్కర కాలనీకి త్రాగునీటి సదుపాయం కల్పించారని,అక్కడ నివసిస్తున్న ప్రజలకు ఇల్లు పట్టాలు అందించే దిశగా ఎమ్మెల్యే రాజప్ప క ృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ అంశాన్ని మరోసారి ఎమ్మెల్యే ద ృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన ఇల్లు పట్టాలు మంజూరు అయ్యేలా తాము క ృషి చేస్తామని తెలిపారు.ఈ వారం ప్రజా దర్బార్‌లో మొత్తం 20 అర్జీలు స్వీకరించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జున్నూరు బాబ్జి, సిరియాల కొండబాబు, కామాడి దశరథ్, చీకట్ల వెంకటేష్, బంగారు రాజు, గౌరీ శంకర్,డీఆర్‌యూసీసీ సభ్యులు ముత్యాల అనిల్,ఐటీడీపీ పాలిక సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రంగాకు పాలాభిషేకం చేసిన సత్యేంద్ర



**తాళ్లపూడి, పెన్ పవర్, డిసెంబర్ 26:**వంగవీటి మోహన్ రంగా వర్ధంతి సందర్భంగా అన్నదేవరపేటలో టీడీపీ యువగళం నాయకులు కాకర్ల సత్యేంద్ర ప్రసాద్ రంగా విగ్రహానికి పాలాభిషేకం చేసి, ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సత్యేంద్ర మాట్లాడుతూ పేదల పెన్నిధి, పేదల ఆకాంక్షల కోసం అహర్నిశలు కష్టపడిన నాయకుడు వంగవీటి మోహన్ రంగా అని అన్నారు. ఆయన వర్గంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించడం జరిగిందని తెలిపారు. కొవ్వూరు నియోజకవర్గంలో టిడిపిలో విధేయుడిగా ఉంటూ, అప్పుడూ ఇప్పుడూ కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న వ్యక్తి కాకర్ల సత్యేంద్ర ప్రసాద్.

# పోలవరం ఆర్ అండ్ ఆర్ పిడిఎఫ్ ను ప్రవేశపెట్టిన తాసిల్దార్ ధర్మేంద్ర..

* పిడిఎఫ్ లో పేరు రానివారు ఆందోళన చెందవద్దు
* అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తిస్తాం,నష్టపరిహారం అందిస్తాం



**కూనవరం,పెన్ పవర్,డిసెంబర్ 26.**పోలవరం ప్రాజెక్టు ముంపుకు గురవుతున్న కూనవరం మండలంలోని మొదటి ప్రాధాన్యతగా 9 గ్రామాల ఆర్ అండ్ ఆర్ పిడిఎఫ్ ప్రవేశపెట్టిన తహసిల్దార్ ధర్మేంద్ర.ఈ సందరరేగా తాసిల్దార్ మాట్లాడుతూ ఆర్ అండ్ ఆర్ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. మండలంలో ఆర్ అండ్ ఆర్ కు తొమ్మిది గ్రామాలలో అర్హుల జాబితా కూనవరం 885,టేకులబోరు 764, పంద్రాజుపల్లి 253,కొంద్రాజుపేట 173,వాల్ పారిపేట 53,శబరి కొత్తగూడెం 318,కూళ్లపాడు154, టేకుబాకా164 మందిని ఆర్ అండ్ ఆర్ కు అర్హులైన జాబితాను విడుదల చేశారు.ఆర్ అండ్ ఆర్ పిడిఎఫ్ లో పేరు రానివారు ఆందోళన చెందవలసిన పనిలేదని,ఇదే ఫైనల్ లిస్టు కాదని అన్నారు.గ్రౌండ్ లెవెల్ లో ఎంక్వయిరీ చేసి అర్హులైన వారిని గుర్తించి సప్లమెంటరీ లిస్టులో వారి పేర్లు నమోదు చేస్తామని తెలిపారు. సప్లమెంటరీ సర్వేలో కూడా వారి పేర్లు రాకపోతే రీ సప్లమెంటరీ చేస్తామని ఈ విధంగా నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని, నిర్వాసితులు ఎవరు అధైర్య పడవద్దని,అర్హులైన ప్రతి ఒక్కరికి ఆర్ అండ్ ఆర్ వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ చెల్లెమ్మ,జల్లి సత్యనారాయణ, వీఆర్వో వెంకన్న పాల్గొన్నారు.

# పోరాటాల ఎర్ర జెండాకు వందేళ్లు..





**కూనవరం,పెన్ పవర్,డిసెంబర్ 26.**భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా సిపిఐ కూనవరం మండల సమితి ఆధ్వర్యంలో కూటూరు గ్రామంలో మండల కార్యదర్శి కామ్రేడ్ లంబు శ్రీనివాసరావు అధ్యక్షతన జెండా ఎగరవేశారు.అనంతరం కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ గుజ్జా మోహన్ రావు మాట్లాడుతూ ఇక్కడ ఏజెన్సీ ప్రాంతంలో భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు.భూ పోరాటాలు, కూలిపోరాటాలు అటవీ హక్కుల,ఉపాధి,సామాజిక, కుల వివక్ష ,భూస్వాముల దోపిడి లాంటి ఎన్నో సామాజిక అణిచివేతలకు వ్యతిరేకంగా ప్రజల గొంతుకై ఎరుపెక్కి ఎగిరిన ఎర్రజెండాకి ఇక్కడి గిరిజన ప్రజానీకానికి అవినాభావ సంబంధం ఉందని గుర్తుచేశారు.ఈరోజు పోడు భూముల పట్టాలు పొందిన ప్రతి గిరిజనుడి భూమి హక్కు పత్రం ఒకప్పటి కమ్యూనిస్టు పోరాటాల ఫలితమేనని అన్నారు.విభజించి పాలించు అన్న బూర్జువా పార్టీల కుతంత్రాల కారణంగా నేడు సంఖ్యా బలం కొంత తగ్గినప్పటికీ కమ్యూనిస్టు పార్టీ అజరామరమైనదని, అన్యాయం అణిచివేత ఎక్కడ జరుగుతుందో అక్కడ తిరగబడే పిడికిలై తిరిగి పుడుతుందని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు జుత్తుక సూర్యచంద్రరావు,సీతారామయ్య,సూరం వెంకటేశ్వర్లు, బుడిపిటి వెంకటేశ్వర్లు, కూటూరు గ్రామస్తులు సున్నం కాంతమ్మ,సున్నం ప్రభాకర్, సున్నం లచ్చయ్య,సున్నం వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణలపై పార్టీలతో సమావేశం

- జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామ మూర్తి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 26:**భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా సవరణలు, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎలెక్టోరల్ మ్యాపింగ్ అంశాలపై తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామ మూర్తి శుక్రవారం కలెక్టరేట్‌లో నెలవారీ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా భారత ఎన్నికల కమిషన్ వారు జారీ చేసిన మార్గదర్శకాలు మేరకు రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా ఓటర్ల జాబితాలపై పరస్పర చర్చలు జరపాలని, సమావేశాల్లో వచ్చిన సూచనలను ప్రస్తుత చట్టపరమైన విధానం మేరకు పరిష్కరించి చర్య నివేదికను కమిషన్‌కు సమర్పించడం జరుగుతుందన్నారు. అందుకు అనుగుణంగా రాజకీయ పార్టీలు కూడా ఈ మేరకు క్షేత్ర స్థాయిలో అధికార యంత్రాంగానికి సహాకారం అందించాల్సి ఉందన్నారు. సమావేశంలో ఓటర్ల జాబితాలో చేర్పులు, తొలగింపులు, సవరణలు, డూప్లికేట్ ఓట్లు, ఫీల్డ్ స్థాయి ధృవీకరణ, సర్ ప్రక్రియలో పారదర్శకత వంటి అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి అభిప్రాయాలు, సూచనలు స్వీకరించినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేస్తూ, ఓటర్ల జాబితా పూర్తిగా తప్పులులేని విధంగా రూపొందించే దిశగా చర్యలు చేపడతామని సీతారామ మూర్తి స్పష్టం చేశారు.ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ తరపున ఎం.ఎస్.ఎస్. ప్రసాద్, టి. నవీన్ కుమార్, వైఎస్సార్ సీపీ తరపున బూత్ ఇన్‌చార్జ్ అడ్వైజర్ టి. దేవధానం, కాంగ్రెస్ పార్టీ తరపున కె. గంగారాజు, ఎస్.టి. రామారావు, జనసేన పార్టీ తరపున పి. రామారావు తో పాటు కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 26:** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని జగ్గంపేట సీఐ వై ఆర్ కే శ్రీనివాస్ సూచించారు. జగ్గంపేటలో శుక్రవారం సీఐ వై ఆర్ కే శ్రీనివాస్, జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి ఎస్సైలు టి.రఘునాథరావు, యువి శివనాగబాబు, జి.సతీష్ సిబ్బందితో కలిసి హెల్మెట్ ధరించి మోటార్ సైకిళ్ల పై ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. హెల్మెట్ వాడకపోతే జరిగే అనర్థాలను తెలియజేశారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో ఎక్కువ శాతం హెల్మెట్ ధారణ చేయకపోవడం వల్లే ప్రాణాలు కోల్పోయారన్నారు. హెల్మెట్ ధారణ చేసి ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు.



# రాజకీయాల్లో ఉన్న తనను రాజకీయంగానే ఎదుర్కోవాలి



* వ్యక్తిత్వ హననానికి పాల్పడడం దిగజారుడు రాజకీయం
* వైసిపి మహిళా నాయకురాలు కొర్నాని అను యాదవ్ సవాలు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 26:** స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయం నుంచి కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగంలో 1997 నుంచి ప్రజా ఉద్యమాల్లో పాల్గొంటూ నేటికీ రాజకీయాల్లో కొనసాగుతున్నానన్నారు. ఆనాటి కాంగ్రెస్ పార్టీలో నగర ఎమ్మెల్యే గా రౌతు సూర్య ప్రకాశరావు ఉన్న సమయంలో పార్టీ కార్యక్రమంలో పాల్గొనే వారమన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ, వైయస్సార్ అనంతరం జగన్ వీరాభిమానిగా తాను జగన్ పాదయాత్రలో భాగంగా రాజమండ్రి వచ్చినప్పుడు ఆ పార్టీలో చేరినట్లు ఆమె తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో 2009లో పార్టీ ఎమ్మెల్సీ గా ఆదిరెడ్డి అప్పారావు కుట్ర రాజకీయాల వల్ల కొన్ని విషయాల్లో బలి పశువు అయ్యానని ఆవేదన వ్యక్తం చేశారు. తన రాజకీయ గురువుగా కడియాల రాజశేఖర్, రాఘవ బాబు అన్నారు. ఆదిరెడ్డి కుటుంబం తనని రాజకీయంగా ఎదుర్కోవా లన్నారు .వైసీపీలో ఉండగా రాజమండ్రి నుంచి లోటస్పాండ్ వరకు వైసిపి పార్టీ చేసిన ఎన్నో ధర్నాలు ప్రజా ఉద్యమాల్లో పాలుపంచుకున్నట్లు అని తెలిపారు. నది కాలుష్యంపై పోరాడుతున్న ఆప్పటి వైసిపి నాయకుడు ,గోదావరి పరిరక్షణ సమితి అధ్యక్షులు టి కే విశ్వేశ్వర రెడ్డి ఉద్యమానికి తాను మద్దతు ఇచ్చానని తెలిపారు. తానేమి వ్యక్తిత్వం లేని, మంచి , చెడు తెలియని దానిని కాదని, ప్రజాస్వామ్య సమాజంలో స్త్రీ స్వేచ్ఛ కున్న హక్కు నువినియోగించుకుంటునన్నారు.

ఆ తెలుగు మహిళా మణి పై కోర్టులో కేసు...

తన స్వేచ్ఛ కొంతమంది మహిళలకు ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ మహిళమణులు తన వ్యక్తిగత జీవితాన్ని రాజకీయ జీవితానికి ముడి పెట్టి అసత్య ఆరోపణలు చేస్తూ వ్యక్తిత్వ హననానికి ఒడిగట్టడం తగదన్నారు. తనను విమర్శించే స్తానిక తొమ్మిదవ వార్డుకు చెందిన తెలుగు మహిళా మణి కోసూరి చండీప్రియ తనని విమర్శించడం గురువింద సామెతను గుర్తు చేస్తుందనని ఎద్దేవా చేసారు. ఆ తెలుగు మహిళా మణి తనపై చేసిన నిరాదార ఆరోపణలకు, వ్యక్తిత్వ హననానికి తాను హైకోర్టులో పరువు నష్టం కేసు వేస్తానని స్పష్టం చేశారు. చట్టపరంగా న్యాయపరంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు.

బీసీ మహిళపై బీసీ ఎమ్మెల్యే కు...

తనకు సంబంధం లేని అత్యాచార సంఘటన లో తన పాత్ర ఉందని పోలీసులపై ఒత్తిడి తెచ్చి కేసులో ఇరికించాలని యత్నించడం దారుణమన్నారు. బిసి ప్రజల (యాదవులు) ఓట్లతో నెగ్గిన బీసీ ఎమ్మెల్యే అయి ఉండి బీసీ మహిళ అయిన తనపై దారుణమైన కుట్రలతో అక్రమ కేసులు పెట్టించడం సరికాదని వాపోయారు. స్థానిక 45వ వార్డు మాజీ కార్పొరేటర్ కొయ్యాల రమణ మేనల్లుడు తనను ఇల్లు అద్దెకు అడిగాడని ఇచ్చానన్నారు . అయితే ఇదంతా ముందస్తు కుట్ర పూర్వకంగానే జరిగిందనే అనుమానం కలుగుతుందన్నారు.

అందులో భాగంగానే నగర ఎమ్మెల్యే తనపై అక్రమ పోలీస్ కేసులో ఇరికించారని తెలిపారు. రమణ మేనల్లుడు తనపై కర్రలతో భయభ్రాంతులకు గురిచేసి హాత్యాయ త్నానికి యత్నించాడని ఆమె ఆరోపించారు.

ఇబ్బందులకు గురిచేసిన పోలీసులు...

ఆంధ్రప్రదేశ్ మానవ హక్కుల సంఘం రాష్ట్ర కన్వీనర్ గా బాధిత మహిళలకు సహాయ పడుతున్నట్లు తెలిపారు. ఈ సంఘటనలో నిందితులకు, తనకు ఎలాంటి సంబంధం లేదని నిందితుల బంధువులు ఇంటిని అద్దెకు తీసుకున్నారన్నారు. వారి ప్రవర్తన బాగోలేదనే కారణంతో ఇల్లు ఖాళీ చేయించినట్లు తెలిపారు. తన ప్రమేయం లేకుండా జరిగిన నేరంలో తనను వన్ టౌన్ పోలీసులు ఇబ్బందులు కలిగించారని, మహిళా అని చూడకుండా హేళన గా మాట్లాడారని. ఆవేదన వ్యక్తం చేశారు.

మాజీ ఎంపీ భరత్ వదిలేయడం పై ఆవేదన...

నగర ప్రజా ప్రతినిధి, తెలుగుదేశం పార్టీ నాయకురాళ్ళు చేస్తున్న విమర్శలకు, ఆరోపణలకు బెదిరిపోవడం లేదన్నారు. అయితే వైసిపి పార్టీకి ఎంతో చేశానని, మాజీ ఎంపీ భరత్ నుంచి మద్దతు లేకపోవడం ఆవేదన కలిగించిందన్నారు. ఏది ఏమైనా జగన్ వీరాభిమానిగా తాను పార్టీలోనే కార్యకర్తగా కొనసాగుతానని స్పష్టం చేశారు.

# టీడీపీ పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సతీష్

**ఆలమూరు, పెన్ పవర్,డిసెంబర్ 26;**అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మండల కేంద్రమైన ఆలమూరుకు చెందిన సీనియర్ నాయకుడు వంటిపల్లి సతీష్ కుమార్ ను నియమించారు. ఆయనను రెండోసారి ఈ పదవిలో నియమించారు. పార్టీ అధిష్టానం నుంచి ఆయన్ను నియమిస్తూ సమాచారం అందించారు. రెండో సారి నియమితులైన సతీష్ ను పలువురు నాయకులు, కార్యకర్తలు అభినందించారు.



## ఆదిత్య యూనివర్సిటీ లియో క్లబ్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన ర్యాలీ





**గండేపల్లి, పెన్ పవర్, డిసెంబర్, 26:**ఆదిత్య యూనివర్సిటీ లియో క్లబ్ ఆధ్వర్యంలో సూరంపాలెం గ్రామంలో బాల్ వివాహ్ ముక్త్ భారత్ (బాల్య వివాహాల నిర్మూలన) అవగాహన ర్యాలీ ని విజయవంతంగా నిర్వహించినట్లు డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. మేడపాటి శ్రీనివాస రెడ్డి తెలియజేసారు. ఈ ర్యాలీ యొక్క ముఖ్య ఉద్దేశ్యం బాల్య వివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలు ప్రజలకు అవగాహన కల్పించడం మరియు పిల్లల హక్కులు, విద్య, ఆరోగ్య పరిరక్షణ అవసరాన్ని తెలియజేయడం. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ, బాల్య వివాహాల నిర్మూలనకు సంబంధించిన నినాదాలు చేశారు.ఈ కార్యక్రమాన్ని లియో కోఆర్డినేటర్ ఎన్. నరేష్ సమన్వయంతో నిర్వహించగా, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డా. డి. కిషోర్ మరియు ఎక్స్‌టెన్షన్ యాక్టివిటీస్ కన్వీనర్ డా. బి. వరప్రసాద్ వారి సంపూర్ణ సహకారం, మార్గదర్శకత్వం అందించారు. వారి ప్రోత్సాహంతో ర్యాలీ విజయవంతంగా నిర్వహించబడింది.స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు ఈ సామాజిక అవగాహన కార్యక్రమాన్ని అభినందించారు, సమాజంలో మార్పు తీసుకురావడం లో ఆదిత్య యూనివర్సిటీ విద్యార్థుల పాత్ర ను ప్రశంసించారు. ఈ ర్యాలీ ద్వారా సమాజ సేవ మరియు సామాజిక బాధ్యత పట్ల ఆదిత్య యూనివర్సిటీ నిబద్ధత స్పష్టమైంది.

## మరిడమ్మ సన్నిధిలో వైభవంగా స్వర్ణ పుష్పార్చన

**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 26 :** పెద్దాపురం పట్టణంలో కొలువైన మరిడమ్మ దేవస్థానంలో శుక్రవారం అమ్మవారికి స్వర్ణ, రజత పుష్పాలతో ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. వేకువజామున నిత్య కైంకార్యాలు నిర్వహించిన అనంతరం ఉత్సవమూర్తులను మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ గర్భగుడి నుంచి ఆస్థాన మండపానికి తీసుకొచ్చారు. మండపంలోని ప్రత్యేక వేదికపై అమ్మవారిని అధిష్టింపచేసి వేదపండితుల పవిత్ర మంత్రోచ్ఛారణల నడుమ ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారి ప్రసాదాన్ని భక్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి, దేవస్థానం సిబ్బంది రమణ, వేద పండితులు నాగదేవర వెంకటశాస్త్రి, ఇంద్రగంటి ప్రసాద్ శర్మ, అధిక సంఖ్యలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో

# పేదలకు రగ్గులు పంపిణీ



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 26**

క్రిస్మస్ సందర్భంగా స్థానిక మున్సిపల్ కాలనీలోని జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు టి కే విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన పలువురు క్రిస్మస్ సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా పేదలకు రగ్గులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు,

కాంగ్రెస్ నాయకులు బాలేపల్లి మురళీధర్, కాంగ్రెస్ నాయకులు వడియారు, జె టి రామారావు మేడవరపు భద్రం, మోర్తా శారద తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటరీ ఉపాధ్యక్షురాలు ను సత్కరించిన అశోక్.



**రౌతులపూడి పెన్ పవర్ డిసెంబర్ 26:**కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఉపాధ్యక్షురాలుగా నియమితులైన గోల్లు వరలక్ష్మిని గురువారం రౌతులపూడి గ్రామ యువనాయకులు యిట్టంశెట్టి అశోక్ నరసింహమూర్తి తన సహచర యువ సైన్యంతో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వరలక్ష్మి స్వగ్రామమైన ఎస్ పైడిపాలలో దుశ్శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం మండలంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు, రానున్న రోజుల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై విస్తృతంగా ఆమెతో చర్చించారు.పార్టీని వార్డు ,గ్రామ, మండల స్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని ఆమె సూచించారు, మండల వ్యాప్తంగా

యువత పని చేస్తూ ప్రజల్లో తెలుగుదేశం పార్టీకి ఆదరణ అభిమానం పెంపొందించేందుకు యువత కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి శ్రేణులు,యువ నాయకులు, యువత కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మను స్మృతి దహన దినోత్సవమును అడ్డుకున్న పోలీసుల వైఖరి పై విమర్శ



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్26:** రాజ భాషగా మను స్మృతి దహన దినం. బహు జన సమాజ్ పార్టీ జన చైతన్య మండలి ఆధ్వర్యంలో గోకవరం బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద జరుప తలపెట్టిన మను స్మృతి దహన దినోత్సవమును పోలీస్ లు అడ్డుకోవడం తో ఇరువర్గాలకు తీవ్ర ఘర్షణ తోపులట జరిగింది. మను స్మృతిని చించి నిరసన తెలియ జేసి పోలీస్ ల తీరును తీవ్రంగా ఖండిచారు. ఈ కార్యక్రమం బహు జన సమాజ్ పార్టీ అర్బన్ ఇంచార్జ్, న్యాయ వాది ఇసకపట్ల రాంబాబు జన చైతన్య మండలి అదినేత పెయ్యి ల పావన ప్రసాద్ లు మాట్లాడుతూ, పోలీస్ లు నిరసన కార్యక్రమం ను అడ్డుకోవటం దారుణ మైన చర్య అని , మానవ హక్కులను హరించటమే నని విమర్శించారు. ఈ కార్యక్రమం లో మద్రి బాబ్జి, పరమట గణేశ్వరరావు ,నక్కా వేంకటరత్నం, రాజు, కొంకి రమేష్, కొనాల లాజరు, మద్దా కృష్ణమూర్తి ,అదిక లో జన చైతన్య మండలి నాయకులు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో ఎమ్మెల్యే ప్రజాదర్బారు



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 26:** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. శుక్రవారం జగ్గంపేట రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్బంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే లక్ష్యంతో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పని చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతి వారం గ్రీవెన్స్ డేగా కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామన్నారు. వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నమోదు చేసి, దాని పరిష్కారం వచ్చే విధంగా చర్యలు తీసుకుంటూ, ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, స్వర్ణాంధ్ర టీం సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డిప్యూటీ ఎంపీడీఓలుగా పదోన్నతి పొందిన అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం



**కాకినాడ రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 26:** కాకినాడ జిల్లా పరిధిలో వివిధ కేడర్ల నుంచి పదోన్నతి పొందిన అధికారులతో జిల్లా కలెక్టర్ గౌరవప్రదంగా సమావేశమయ్యారు. జిల్లా పరిషత్ యాజమా న్యంలో సీనియర్ అసిస్టెంట్లుగా పనిచేసిన 6 మంది, అలాగే పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులుగా పనిచేసిన 14 మంది మొత్తం 20 మంది అధికారులు పదోన్నతి పొంది డిప్యూటీ ఎంపీడీఓలు (జి ఎస్ డబ్ల్యూ ఎస్)గా ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు ప్రజలకు సమర్థవంతంగా అందేలా కృషి చేయాలని, అలాగే సర్వేలు సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజాసేవలో పారదర్శకత, బాధ్యత, సమయపాలన ఎంతో ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## ఎంపి, ఎమ్మెల్యే లను మర్యాద పూర్వకంగా కలిసిన కాశి శ్రీను



**కాట్రేనికోన పెన్ పవర్ డిసెంబర్ 26**
డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు గా నియమితులైన కాట్రేనికోన మండలం పల్లం కురు గ్రామానికి చెందిన కాశి శ్రీనివాసరావు ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు
(బుచ్చిబాబు) ని, అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ ని శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియ జేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను అందరినీ కలుపుకొని, సమన్వయంతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని శ్రీనివాసరావు అన్నారు. అయన వెంట ఇసుక పట్ల వెంకటేశ్వరరావు, మంతెన బాబు, సొసైటీ అధ్యక్షులు మంతెన సూరిబాబురాజు మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు బడుగు పుల్లారావు, నీటి సంఘం అధ్యక్షులు ఇసుక పట్ల వెంకటరమణ, ఇసుక పట్ల రాంబాబు, పెనుమత్స రాంబాబు రాజు, భూపతి రాజు వర్మ, ఇసుక పట్ల సురేష్, ఇసుక పట్ల చక్రం, మోకా సత్తిబాబు, చేకూరి వాసు, మేకల శ్రీను, తదితరులు ఉన్నారు.

## తిరుమాలిలో ఘోరం, గుడిసెలను తగులబెట్టిన అహంకారి.



- కౌలు రైతుకు కష్టాలు, స్పందించని అధికారులు.
- నిలువ నీడలేక న్యాయం కోసం బాధితుల ఆవేదన.

**ఏలేశ్వరం, పెన్ పవర్, డిసెంబర్ 26:** తిరుమాలి గ్రామానికి కూత వేటు దూరంలో ఏలేరు ప్రధాన కాలువ ఒడ్డున ఉన్న సపోటా తోటలో జరిగిన ఘోరం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పట్టపగలే ఇంట్లో మహిళలు నివాసం ఉండగానే గుడిసెల పై ఎండు గడ్డి వేసి తగలబెట్టాడు. ప్రాణ రక్షణ కోసం మహిళలు రోధిస్తూ సపోటా తోటలోకి పరుగులు తీశారు. అమానవీయ ఘటనతో తిరుమాలి గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. తిరుమాలి గ్రామానికి చెందిన పసల కృష్ణ అనే వ్యక్తి చేసిన దుశ్చర్యకు ఊరంతా ముక్కున వేలేసుకుంది.

వివరాల్లోకి వెళితే కిలాడి వీర్రాజు అనే కౌలు రైతు తిరుమాలి గ్రామం చెంతన ఏలేరు ప్రధాన కాలువ ఒడ్డున ఉన్న ఎకరం సపోటా తోటను 25 సంవత్సరాల నుంచి ఏనుగు భూషణం కు గల తోటను కౌలుకు తీసుకుంటూ జీవనం సాగిస్తూ ఉన్నాడు. చచ్చుటి కులానికి చెందిన వీర్రాజు తాత ముత్తాతల నుంచి పండ్ల తోటలు పెంపచడం వంశ పారంపర్య వృత్తిగా జీవనం సాగిస్తున్నాడు. వీర్రాజు తమ ఏడుగురు సంతానంతో సపోటా తోటలో రెండు పాకలు వేసుకుని జీవనం సాగించేవాడు. ఇటీవల తోట యజమాని ఏనుగు భూషణం మృతి చెందడంతో వారి వారసులు కౌలు చేసుకునేందుకు వీర్రాజుకు తోటను అప్పగించారు. అయితే వీర్రాజు వృద్ధుడు కావడంతో ఆయన వారసులు లోవరాజు, చిన్న, కుటుంబ సభ్యులు తోటను పర్యవేక్షిస్తున్నారు. ఇదిలా ఉండగా తిరుమాలి గ్రామానికి చెందిన పసల కృష్ణ అనే వ్యక్తి మగవాళ్ళు ఎవరూ లేని సమయం చూసుకొని మహిళలు పాకలలో ఉండగానే గుడిసెలపై గడ్డి వేసి తగలబెట్టాడు. దీంతో ప్రాణ రక్షణతో మహిళలు తోటలోకి పరుగులు తీశారు. విషయం తెలుసుకున్న వీర్రాజు అతని కుటుంబ సభ్యులు న్యాయం కోసం ఏలేశ్వరం పోలీస్ స్టేషన్ ఆశ్రయించి పసల కృష్ణ పై ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేశారనే కక్షతో వీర్రాజు కుమారుడు చిన్నపై కుల దూషణ చేస్తూ దాడి యత్నం చేశాడు. ఈ మేరకు ప్రాణ రక్షణ కల్పించాలి అని సుమారు ఐదు రోజులుగా బాధితులు న్యాయం కోసం పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్నామని చిన్న మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు. కులం పేరుతో బండ బూతులు తిట్టి, దాడి ప్రయత్నం చేసిన పసల కృష్ణ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని బాధితులు పట్టుబడుతున్నారు. లేని పక్షంలో జిల్లా ఎస్పీని, కలెక్టర్ ను కలిసి తమకు న్యాయం జరిగేల చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు వీర్రాజు కుటుంబ సభ్యులు తెలుపుతున్నారు.

## యేసుక్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి ఎంతో అవసరం.

- ముదునూరి మురళీ కృష్ణంరాజు.




**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 26:** యేసుక్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి ఎంతో అవసరమని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నరసాపురం పార్లమెంటు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు అన్నారు. ప్రత్తిపాడు మండలం ధర్మవరం
క్రీస్తు దేవాలయంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాస్టర్ జోషఫ్ ఆహ్వానం మేరకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా కేక్ కటింగ్ చేసి క్రిస్మస్ వేడుకలను ప్రారంభించారు. క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని మురళీ కృష్ణంరాజు 50 మంది నిరుపేదలకు చీరలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ రెవ, ఎలీషా, ధర్మవరం గ్రామ సర్పంచ్ బెంతుకుర్తి సుశీల అబ్బాయి, జువ్వల దొరబాబు, బొల్లు నాగేశ్వరరావు, కోలా తాతబాబు, జువ్వల దొరబాబు, తూపాటి బాబ్జి, యాళ్ల ఏసు, జువ్వల ముసలయ్య, ముడదా ఏసు, రాపా అప్పన్న, మారెళ్ళ అప్పనబాబు, జువ్వల రాజు, క్రీస్తు దేవాలయం సభ్యులు, యూత్ సభ్యులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జెపిఎల్ సీజన్ 6 విజేత చీమ 11 టీం



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 26:** స్థానిక గుర్రంపాలెం రోడ్ లోని బాలాజీ రైస్ మిల్ ఎదురుగా ఉన్న గ్రౌండ్లో జగ్గంపేట ప్రీమియర్ లీగ్ (జెపిఎల్) సీజన్ సిక్స్ క్రికెట్ పోటీలు వైభవంగా ముగిశాయి. ఈ పోటీలలో విజేతగా చీమ 11, రన్నర్ గా ఏజీకే చాలెంజర్స్, మూడో స్థానంలో కోటి కింగ్స్ నిలిచాయి. బెస్ట్ బ్యాట్స్ మన్ గా జి.చిన్న, బెస్ట్ బౌలర్ గా సంజయ్ రాజా బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేట మండలం టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు హాజరై విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. జెపిఎల్ సీజన్ 6 విజేత చీమ 11 ఎస్ టీంకు రూ. 10వేలు జీను మణి బాబు స్పాన్సర్ చేశారు. జె పి ఎల్ సీజన్ 6 రెండవ బహుమతి ఏ జీకే ఛాలెంజర్స్ టీంకు రూ. 8వేలు దేవరపల్లి మూర్తి, మూడవ స్థానంలో నిలిచిన కోటి కింగ్స్ టీంకు రూ. 7వేలు పాలచర్ల నాగేంద్ర చౌదరి స్పాన్సర్ చేశారు. విన్నర్స్ కప్పు ఆశీర్వాద్ రియల్ ఎస్టేట్ కేఎస్ రాజు అందించగా, రనర్స్ కప్పు ముక్క సింగరయ్య అందించారు. క్రీడాకారులకు భోజన వసతి గట్టి సాయిరాం, గట్టి అయ్యప్ప సమకూర్చారు. టోర్నమెంట్ అంతటికీ బాల్స్ పీల మణికంఠ, ఫ్రూట్స్ లావేటి నాయుడు సమకూర్చారు. అనంతరం జీను మణిబాబు మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు, క్రికెట్ బెట్టింగ్లకు పాల్పడకుండా క్రీడలలో రాణించాలన్నారు. దీని ద్వారా శరీర దృఢత్వంతో పాటు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశాలు రావడం జరుగుతుందన్నారు. జగ్గంపేట లో క్రికెట్ స్టేడియం కూడా జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ద్వారా నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాయి సాయి, పిలా మహేష్, బండారు నాని, హరి గోపాల్, తోట అనిల్, లావేటి నాయుడు, పి జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## కాట్రావులపల్లి హైస్కూల్ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 26:** జగ్గంపేట మండలం కాట్రావులపల్లి బచ్చు ఫౌండేషన్ ఏలేటి పెద్ద వీరన్న మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కీర్తిశేషులు ముసిరెడ్డి ఆంజనేయులు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ నిర్వాహకులు ముసిరెడ్డి ఆదినారాయణ, ముసిరెడ్డి నాగేశ్వరరావు, ముసిరెడ్డి శ్రీనివాస్ 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ శుక్రవారం హైస్కూల్లో అందజేశారు. ఈ సందర్భంగా ముసిరెడ్డి నాగేశ్వరరావు మాట్లాడుతూ కాట్రావులపల్లి హైస్కూల్ లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల్లో అన్ని విధాల మేధస్సు పెంచే విధంగా ఈ స్టడీ మెటీరియల్ రూపొందించామన్నారు. దీనిని చదువుకుని రేపు రాబోయే పరీక్షల్లో ఫస్ట్ క్లాస్ మార్కులతో 100. శాతం ఉత్తీర్ణతతో మన గ్రామానికి ఈ హైస్కూల్ కి మంచి పేరు తీసుకురావాలన్నారు. హైస్కూల్ నుండి ఎంతోమంది దేశం నలుమూలల ఉద్యోగాలు నిర్వహిస్తున్నారని క్రీడా రంగంలో కూడా అనేక మెడల్స్ తీసుకొచ్చారని నాగేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో సుంకర సీతారామయ్య, కంటే రామారావు, సుంకర రవి, బిక్కిన బాబి, రాయుడు శివ, రాయపాటి బాబురావు, పెద్దాడ వెంకన్న, కాకరపల్లి కామేశ్వరరావు, చంద్రమౌళి చిట్టి గారు, షేక్ మొగలావలి, దమర్ సింగ్ మధు, పోలినాటి ఎర్రా శాస్త్రి, కానేటి ప్రసాద్, లంక సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురం పార్లమెంటు టిడిపి కార్యదర్శిగా వక్కపట్ల సువర్చన



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 26;** అమలాపురం పార్లమెంటు టిడిపి కార్యదర్శిగా ఆలమూరు మండలం పినపళ్ల మాజీ ఎంపీటీసీ వక్కపట్ల లక్ష్మీ సువర్చ ను నియమించారు. ఈ మేరకు రాష్ట్ర టిడిపి అధిష్టానం ఉత్తర్వులు జారీచేసింది. ఈమె 2009 సంవత్సరంలో ఎంపీటీసీగా ఎంపికయ్యారు. అలాగే సువర్చన భర్త లక్ష్మణరావు 2013 సంవత్సరంలో ఆలమూరు మార్కెట్ కమిటీ చైర్మన్గా పనిచేశారు. అలాగే పినపళ్ల పంచాయతీ ఉప సర్పంచిగా కూడా పనిచేశారు. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు లక్ష్మణరావు నమ్మిన బంటుగా ఉన్నారు. పార్లమెంటు టిడిపి కార్యదర్శి పదవి రావడానికి సహకరించిన ఎమ్మెల్యే బండారుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## హోసన్నా మందిరంలో ఘనంగా క్రిస్మస్ ప్రార్థనలు

- భక్తి శ్రద్ధలతో క్రీస్తును ఆరాధించిన క్రైస్తవ సమాజం
- శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 26:** ప్రపంచ పండుగ క్రీస్తు జన్మదినం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా నగరంలో క్రైస్తవ చర్చి లు లన్నీ రంగురంగుల దీపాలంకరణతో ముస్తాబయ్యాయి. క్రిస్మస్ పర్వదినం గురువారం నగరంలోని చర్చి ల్లో క్రైస్తవ సోదర సోదరీమణులు, కుటుంబాలతో సహా యేసుక్రీస్తును ఆరాధిస్తూ ప్రత్యేక పాటలతో, సర్వ మానవాళి శ్రేయసు కోసం ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. స్థానిక లాలాచెరువు హోసన్న ప్రార్థనా మందిరంలో మందిరం వ్యవస్థాపకులు, పాస్టారు రెవరెండ్ జాన్ వెస్లీ క్రిస్మస్ సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా దేవుని కుమారుడు ఏసుక్రీస్తు ప్రపంచ మానవాళికి శాంతి, సమాధానాలు అనుగ్రహిచారని , ఆయన ప్రేమ, క్షమాగుణం నేటి మానవులు అనుసరించాలని ఉద్బోదించారు. క్రిస్మస్ సందర్భంగా చర్చికి విచ్చేసి మాజీ ఎంపీ భరత్ రామ్ క్రైస్తవ భక్తులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భరత్ రామ్ మాట్లాడుతూ, సమాజంలో శాంతి , సామరస్యాలతో , పరమత సహనం తో సామాజిక అభివృద్ధికి క్రైస్తవ సమాజం పాటుపడుతుందని అన్నారు. క్రీస్తు దీవెనలు, క్రైస్తవుల ఆశీస్సులు తమ పార్టీ పైన అధినేత జగన్ పైన ,తమ పైన ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు.
నెతంజా చర్చిలో...
స్థానిక ఏవి అప్పారావు రోడ్ లో ఉన్న నెతంజా మెమోరియల్ చర్చిలో
రాష్ట్ర మైనారిటీ క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, నేతంజ చర్చి, స్వచ్ఛంద సంస్థల వ్యవస్థాపకులు, పాస్టరు ,రెవరెండ్ డాక్టర్ కొమ్మనపల్లి ప్రతాఫ్ సిన్హా ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి క్రిస్మస్ సందేశాన్ని అందించారు. ప్రతి వ్యక్తి ప్రభువైన యేసు క్రీస్తు బోధనలతో సన్మార్గంలో నడవాలని, శాంతియుత సమాజానికి దోహదపడాలని అన్నారు.
ఇంకా నగరంలో దానవాపేటలోని సెయింట్ పీటర్స్ లూథరన్ చర్చి, చర్చి పేట వద్ద ఉన్న సెయింట్ ఫాల్స్ లూథరన్ చర్చ్, ఆల్కాట్ గార్డెన్స్ లోని ఏపీ పానియా చర్చ్, సుబ్రహ్మణ్యమైదా నం లోని లూథరన్ ట్రినిటీ చర్చిలోనూ సెయింట్ గ్లోరియా డే చర్చిలోనూ, లూథరగిరి చర్చ్, క్వారీ రోడ్ లోని క్రైస్ట్ వర్షిప్ చర్చిలోనూ, లేటర్ డే చర్చిలోనూ,
ఇంకా నగరంలోని పలు క్రైస్తవ ఆలయాలులో క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు, క్రిస్మస్ సందేశాలతో క్రైస్తవ సమాజం ఉత్సాహంగా, ఉల్లాసభరితంగా క్రిస్మస్ పండుగ ను జరుపుకున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు క్రైస్తవ సమాజానికి శుభాకాంక్షలు తెలిపారు.

## మార్స్ కంప్యూటర్స్ ఆధ్వర్యంలో చార్లెస్ బాబేజ్ జయంతి వేడుకలు.




**ఏలేశ్వరం, పెన్ పవర్, డిసెంబర్ 26:** పట్టణంలో మార్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో కంప్యూటర్ పితామహుడు చార్లెస్ బాబేజ్ 234వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మార్స్ కంప్యూటర్స్ నిర్వహకులు అడపా దుర్గారావు, విద్యార్థులతో కలిసి చార్లెస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మొదటిసారిగా కంప్యూటర్ కనుగొని ప్రపంచానికి సాంకేతిక విద్యను అందించిన ఏకైక వ్యక్తి చార్లెస్ అన్నారు. ఈ కార్యక్రమంలో కోరాడ రాజు, గోళ్ళ సతీష్, ఉడతల రమణారావు, మసిరపు అరుణ, జువ్విన రాజు, మండ రాజేష్, గొల్లపల్లి గంగాధర్, ఆలమూరు సుబ్బారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:editorpenpower @gmail.com

# చుండ్రు వెంకన్న రావు చౌదరికి జిల్లా టీడీపీ వైస్ ప్రెసిడెంట్‌గా అభినందనలు

**కాకినాడ రూరల్, పెన్ పవర్ డిసెంబర్ 26:** టీడీపీ అధిష్టానం ఇటీవల విడుదల చేసిన పార్టీ జాబితాలో కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండల పరిధిలోని వేలంగి గ్రామానికి చెందిన చుండ్రు వెంకన్న రావు చౌదరిని జిల్లా టీడీపీ వైస్ ప్రెసిడెంట్‌గా ప్రకటించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం రామచంద్రపురం నియోజక వర్గం కాజులూరు మండల టీడీపీ సీనియర్ నాయకులు, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ చుండ్రు వీర్రాజు చౌదరి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పలువురు చుండ్రు వెంకన్న రావు చౌదరిని ఆయన స్వగృహంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి సాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగర కృష్ణ, నక్క శ్రీను, అత్తిలి వెంకటరమణ, కొల్లి హనుమంతరావు, కొప్పాక రాంబాబు చౌదరి, పేపకాయల సత్తిబాబు తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను, జ్యోతుల నవీన్ ను కలసిన చదరం చంటిబాబు.



**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 26:** తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమితులైన కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామానికి చెందిన చదరం చంటిబాబు శుక్రవారం జగ్గంపేట మండలం ఇర్రిపాకలో జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూను, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి వారిని ఘనంగా సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా చంటిబాబు మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఈ అవకాశం కల్పించిన మా ప్రియతమ నేతలు జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని నవీన్ గారి సహకారంతో జిల్లాలో టిడిపిని మరింత పటిష్టపరిచి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయకేతనం ఎగరవేయడానికి అహర్నిశలు పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడిఎంపీపీ తోట రవి, సొసైటీ చైర్మన్ లు కుర్ల చిన్నబాబు, తోట గాంధీ, తూము కుమార్, భూపాలపట్నం ప్రసాద్, గుడాల రాంబాబు, కాళ్ళ వెంకటేష్, బొదిరెడ్ల సుబ్బారావు, విద్యా కమిటీ చైర్మన్ ఆళ్ళ బాబులు, గండే కాశీ, గొల్లపల్లి సూరిబాబు, దాడి గోవింద్ , మళ్ళ రమేష్, యడ్ల కృష్ణ , ఆళ్ళ దుర్గబాబు తదితరులు పాల్గొన్నారు.ద

## నీలాద్రిరావుపేట లో క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్



**గండేపల్లి, పెన్ పవర్, డిసెంబర్, 26:** గండేపల్లి మండలం నీలాద్రిరావుపేట గ్రామం లో కాలనీ లో గల చర్చ్ లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో సంఘం వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిధిగా పాల్గొన్న జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ సందర్బంగా రమేష్ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. సంఘం ఆహ్వానన్ని మన్నించి విచ్చేసిన రమేష్ గారికి సంఘం వారు పాస్టర్ గారు ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ యేసు జన్మించిన ఈ శుభదినం రోజున.. మీ కుటుంబంలో అందరికీ ఆరోగ్యం, ఆనందం కలగాలని కోరుకుంటూ, క్రీస్తు వల్ల మీకు దీర్ఘాయువు కలగాలని, మీరు మరింత సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటూన్నామ్మని అందరికి క్రిష్మస్ శుభాకాంక్షలు తెలిచేశారు. ఈ కార్యక్రమం లపల్లా ప్రసాద్ దారబల్ల సద్గురుమూర్తి యడల శివ, అక్కరబోయిన రాజు, దూది, శ్రీనివాస్, దరబల్ల మురళీకృష్ణ, కొరిమి సురేష్, మల్లీరెడ్డి బుల్లి కృష్ణ, కొత్తల దుర్గారావు, తనగాల శ్రీను వెన్న దుర్గా ప్రసాద్, కోలా వీరబాబు అక్కిరబోయిన కృష్ణ, గవర సుధాకర్, మాదారపు వీరబాబు, కురుమల్ల నాగేశ్వరావు, అడబాల వీరబాబు, నేదూరి సతీష్, అడబాల గణేష్, యడల వీరబాబు యడల వినయ్, తోట మణికంఠ నాయుడు, రామకుర్తి శ్రీరాంమూర్తి అక్కరాబోయిన బాలు, అక్కరాబోయిన గంగాధర్, జక్కి గణేష్ జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాట్రేనికోన స్టేషన్లో తనిఖీలు చేసిన ఎస్పీ



**కాట్రేనికోన పెన్ పవర్ డిసెంబర్ 26**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ శ్రీ రాహుల్ మీనా, శుక్రవారం కాట్రేనికోన పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీలలో భాగంగా సందర్శించారు. ముందుగా, ఎస్పీ కి పోలీస్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. అనంతరం స్టేషన్ పరిధిలోని సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

ఇప్పటివరకు కాట్రేనికోన పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులలో, దర్యాప్తులో ఉన్న కేసుల పురోగతిని సమీక్షించారు. దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయడం కొరకు తగిన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

టెక్నాలజీ వినియోగం: నేరాల నియంత్రణ, కేసుల నమోదు, దర్యాప్తులలో టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించడంపై సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

ట్రాఫిక్ భద్రతపై అవగాహన: ప్రజల్లో ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. దీని ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా నివారించాలని ఆదేశించారు.

కోర్టు మానిటరింగ్ : కోర్టు మానిటరింగ్ విభాగాలు చేస్తున్న కృషిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. కేసులలో శిక్షలు పడిన రేటు పెరగడం వ్యవస్థ యొక్క పటిష్టతకు నిదర్శనమని తెలిపారు. ఈ ప్రక్రియను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు.

కార్యక్రమంలో అమలాపురం డి.ఎస్.పి టి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ , కాట్రేనికోన ఎస్సై అవినాష్ ,పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# తాగునీటి పైపుల లీకులను అరికట్టాలి



**అప్పారావుపేట జనవాణిలో ఎమ్మెల్యే ధర్మరాజుకు వినతులు**

**పెన్ పవర్ । ఉంగుటూరునవంబర్ 26:** ఉంగుటూరు మండలం అప్పారావుపేట గ్రామంలో శుక్రవారం నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో గ్రామస్థులు తమ సమస్యలను ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు దృష్టికి తీసుకువచ్చారు. చేబ్రోలు నూతుల చెరువు గట్టున ఉన్న బోరు నుంచి సుమారు 4 కిలోమీటర్ల పైపు మార్గం ద్వారా గ్రామానికి తాగునీరు సరఫరా అవుతుందని, ప్రస్తుతం పీవీసీ పైపుల ద్వారా నీరు వస్తుండటంతో తరచూ లీకులు ఏర్పడి తాగునీటి ఇబ్బందులు ఎదురవుతున్నామని గ్రామస్థులు విన్నవించారు. పీవీసీ పైపుల స్థానంలో హెచ్చ్రీ పైపులు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరారు.

అదేవిధంగా కాలనీల్లో రోడ్ల నిర్మాణం, ఇళ్ల స్థలాల మంజూరు, వికలాంగులువితంతువులకు పింఛన్లు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మ నిర్మాణం వంటి పలు సమస్యలను గ్రామస్థులు ఆయన ఎదుట ఏకరువు పెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధర్మరాజు మాట్లాడుతూ, అన్ని సమస్యలను ఒకేసారి పరిష్కరించడం సాధ్యం కాదని, ప్రాధాన్యతా క్రమంలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

తాగునీటి పైపుల సమస్యపై ఇప్పటికే ప్రతిపాదనలు పంపించినట్లు ఆర్డబ్ల్యూఎస్ వర్క్స్ ఇన్‌స్పెక్టర్ జానీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో సర్పంచి తానింకి అంజనేయులు, మాజీ సర్పంచి బళ్ల రమేష్, తహశీల్దారు పూర్ణచంద్రప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో ముత్తయ్య, హౌసింగ్ ఏఈ సీహెచ్ సతీష్, కూటమి నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## తెదేపా ఏలూరు జిల్లా ఉపాధ్యక్షుడు వంగపండుకు సన్మానం

**పెన్ పవర్ ఉంగుటూరు నవంబర్ 26 :** ఏలూరు జిల్లా తెదేపా కమిటీలో ఉపాధ్యక్షునిగా ఎంపికైన ఉంగుటూరు మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన వంగపండు సత్యనారాయణకు పలువురు తెదేపా నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గణపవరం మాజీ ఎంపీటీసీ సభ్యుడు రౌంగల శ్రీనివాస్, నిడమర్రు మండలం మాజీ వైస్ ఎంపీపీ నౌడు అచ్చారావు, అప్పారావుపేట మాజీ సర్పంచి బళ్ల రమేష్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు వంగపండు సత్యనారాయణ మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెదేపా సత్తా చాటేలా అందరూ సమిష్టిగా కృషి చేయాలని అన్నారు.



# వంగవీటి మోహన్ రంగా వర్ధంతి



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 26:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి. వంగవీటి మోహన్ రంగా 37వ వర్ధంతిని జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. వంగవీటి మోహన్ రంగా విగ్రహాన్ని పూలమాలలతో అలంకరించి జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మరోతి శివ గణేష్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా శివ గణేష్ మాట్లాడుతూ వంగవీటి మోహన్ రంగ హత్య ఘటన భారతదేశ ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని ఆయన స్ఫూర్తితో బహుజనులకు రాజ్యాధికారం వచ్చేవరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజల తరఫున పోరాడుతూనే ఉంటాయని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ వత్సవాయి సత్యనారాయణ రాజు అనే బాబు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ నక్క సత్యనారాయణ, జగ్గంపేట నియోజకవర్గం బ్లాక్ వన్ అధ్యక్షులు చంద్రమౌళి వెంకటరత్నం అనే చిన్నారి, రంగా అభిమానులు పాల్గొన్నారు.

## డెయిరీ ఫామ్ నిర్వాహకులు గేదెల ఫారం వద్ద సీసీ కెమెరా తప్పనిసరి

* కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. వి.వి. సత్యనారాయణమూర్తి

**సీతానగరం, పెన్ పవర్, డిసెంబర్ 26:** కొన్ని రోజుల క్రితం తొమ్మిది మూగ జీవాలు విష ప్రయోగంతో మృతి చెందిన విషయం మరువక ముందే ములకల్లంక గ్రామంలో మరో ఐదు గేదెలు మృతి చెందిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. శుక్రవారం మండలంలోని కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ వి.వి. సత్యనారాయణమూర్తి అధ్యక్షతన సీతానగరం ఎస్సై డి. రామ్ కుమార్ సమక్షంలో ములకల్లంక గ్రామంలో పాడి రైతులకు గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గేదెల ఫామ్ వద్ద జరిగిన సంఘటనలను దృష్టిలో పెట్టుకుని పాడి గేదెలు ఉన్న రైతులు సీసీ కెమెరాలు ఆవశ్యకత సోలార్ ప్యానెల్ ల ద్వారా లైట్లు ఏర్పాటు చేసుకోవాలని గేదెల ఫామ్ లకు చెందిన నిర్వహకులు ప్రతిరోజు ఫారం వద్ద కాపలా ఉండాలని అన్నారు. ఎప్పటికప్పుడు పోలీస్ గస్తీని కూడా నిరంతరం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎవరైనా అనుమానితులు గురించి తెలిసినట్లయితే వెంటనే పోలీస్ స్టేషన్కు లేదా గస్తీలో ఉన్న పోలీసులకు గాని తెలియజేయాలని గోదావరి నది మధ్యలో ఉన్న ములకల్లంక గ్రామంలో గ్రామస్తులు రైతులు కలసి డ్రోన్ కెమెరా ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా సైబర్ నేరాల పైన రోడ్డు భద్రత నియమాలపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రైతులు పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.



## సుఖాంతమైన బాలికల మిస్సింగ్ కేసు

**రాజమహేంద్రవరం , పెన్ పవర్, డిసెంబర్ 26**

వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ముగ్గురు అమ్మాయిల మిస్సింగ్ కేసు సుఖాంతమైందని వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ప్రత్యేక చొరవతో అతి తక్కువ సమయంలోనే కేసును జిల్లా పోలీసులు చేదించారని ఆయన తెలిపారు. జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో కేసును చేదించుటకు స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేసిన సంగతి విధితమే. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురు అమ్మాయిలు కలిసి ఈనెల 24న వారి ఇళ్ల నుండి వెళ్లి కనిపించకుండా పోయారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాజమహేంద్రవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. కేసు దర్యాప్తులో పురోగతి కోసం, సీసీ కెమెరాలు, సాంకేతిక సాక్ష్యాలు, సోషల్ మీడియా అకౌంట్స్ వంటి వాటిని శోధించి ముగ్గురు అమ్మాయిలను గుర్తించడంలో జిల్లా పోలీస్ యంత్రాంగం కృషి చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఈ కేసు చేదించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపిన పోలీస్ అధికారులను సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారన్నారు.

## వి ఎం రంగాకు నివాళులు



**జీలుగుమిల్లి, పెన్ పవర్, డిసెంబర్ 26;** బడుగు బలహీన వర్గాల ప్రజలకు వి ఎం రంగ చేసిన సేవలు మరువలేను వని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. శుక్రవారం జీలుగుమిల్లిలో వియంరంగ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, జీలుగుమిల్లి సొసైటీ చైర్ పర్సన్ సరిపల్లి సత్యనారాయణ రాజు, పద్దం వెంకటకృష్ణ , సిరి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## కిర్లంపూడిలో ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు.




**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 26:** మండల కేంద్రమైన కిర్లంపూడి విజ్ఞాన భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రత్తిపాడు ఖండ కిర్లంపూడి రెవెన్యూ జగపతినగరం సంఘ మండలంలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా విజ్ఞాన భారతి హైస్కూల్ ఆవరణలో హిందూ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపాల్ గాది శ్రీనివాసరావు, కిర్లంపూడి మండలం బిజెపి అధ్యక్షులు శరకణం రాజబాబు పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అధ్యక్షులు బాదంపూడి సూర్యనారాయణ , ముఖ్య అతిథులుగా పెంటకోట నాగబాబు, స్వామీజీ యోగి శ్రీశ్రీశ్రీ విశ్వనంద భారతి దత్త సాయి స్వామి, ధూళిపూడి పట్టాభి రామయ్య, దాడి అనురాధ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, బిజెపి నాయకులు అల్లు శివరామ కృష్ణ, బిజెపి మాజీ అధ్యక్షులు ఎడాలి రాంబాబు, కంటా కాశీ విశ్వనాథం, దొడ్డా అప్పారావు, బుద్ధ పెద్దకాపు, జ్యోతుల దుర్గాప్రసాద్, జల బాబు, వానపల్లి గంగారావు, విజ్ఞాన భారతి పాఠశాల సిబ్బంది, సుమారు 300 మంది హిందూ బంధువులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, గోష్ ప్రదర్శన ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుంది.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్

మంత్రి వాసంశెట్టి సుభాష్

**రామచంద్రపురం, డిసెంబర్ 26:** ప్రజల నుంచి వినతులు స్వీకరించి వారి సమస్యలకు సత్వర పరిష్కారం చూపడమే ధ్యేయంగా ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. శుక్రవారం రామచంద్ర పురంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో మంత్రి ప్రజల నుంచి అర్జీలు,ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే లక్ష్యంతో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటు లో ఉండి పనిచేస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతి వారం 'గ్రీవెన్స్ డే'గా ప్రజా దర్బార్ నిర్వహిస్తూ ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేసి, తగిన చర్యలు తీసుకుని సమస్యకు పరిష్కారం వచ్చేలా కృషి చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అమలాపురం పార్లమెంట్ కమిటీ కార్యదర్శి సిర్రా సురేష్, అధికార ప్రతినిధి వనుం వీరబ్రహ్మం, కూటమి పార్టీ శ్రేణులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.



## వేతనాలు పూర్తిగా అందుకునే పనులు నిర్వహించండి

ఎంపీడీవో సత్య హరికృష్ణ రెడ్డి



**గండేపల్లి, పెన్ పవర్, డిసెంబర్, 26**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీలకు పూర్తి వేతనాలు అందుకునే విధంగా పనులు నిర్వహించాలని ఉపాధి కూలీలకు సూచించారు. ఉపాధి పనులు పరిశీలల్లో భాగంగా శుక్రవారం మండల పరిధి సుబ్బయ్యంపేట గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలస కూలీలను నివారించేందుకుగాను పరవేశపెట్టిన పథకంగా తెలియజేశారు. ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం వలస కూలీల నివారణతో పాటు కుటుంబ వాసన కూడా ఉపయోగపడే విధంగా కూలి రేట్లను పించారని తెలియజేశారు. దీనిని గమనించి కూలీలు రోజు కూలీపనుల లో పూర్తి వేతనం అందుకునే విధంగా పనులు నిర్వహించి తద్వారా కుటుంబం తీర్చుకునేందుకు ఉపయోగపడుతుందన్నారు. అంతేకాకుండా ఉపాధి పథకం ద్వారా అనేక పనులు నిర్వహించేందుకు ప్రభుత్వం ఎన్నో రూపకల్పనలు చేసి తద్వారా అర్హులైన లబ్ధిదారులకు అందిస్తుందని తెలియజేశారు. ఈ ఈయన వెంట గ్రామ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి కూలీలు ఉన్నారు.

## వంగవీటి మోహన రంగా సేవలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకం

* రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్



**కాజులూరు, పెన్ పవర్,డిసెంబర్ 26:**
పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు స్వర్గీయ వంగవీటి మోహన రంగా అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శుక్రవారం వంగవీటి మోహన రంగా వర్ధంతి సందర్భంగా కాజులూరు మండలం జగన్నాథగిరిలో ఆయన చిత్ర పటానికి మంత్రి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లా డుతూ సామాజిక న్యాయం, పేదల హక్కుల కోసం వంగవీటి మోహన రంగా చేసిన పోరాటం ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఆయనఆశయాలను కొనసాగిస్తూ ప్రజల కోసం నిరంతరం పనిచేయడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. వంగవీటి మోహన రంగా ఒక వ్యక్తి మాత్రమే కాకుండా ఒక ఉద్యమమని, అన్యాయానికి ఎదురొడ్డి నిలబడి పేదల పక్షాన నిలిచిన మహానాయ కుడని మంత్రి గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ వైస్ చైర్మన్ దడాల నాగార్జున, కోట తాతబ్బాయి,అంగర కృష్ణ,వల్లు అర్జునరావు,వనుం వీరబ్రహ్మం, పేపకాయల బాబ్జి, రెడ్డి శేషారావు,యాళ్ల సత్తిబాబు, యాళ్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు కాపుల రిజర్వేషన్ సమస్యపై జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని ముదునూరికి వినతి.

**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 26:** తూర్పు కాపుల రిజర్వేషన్ సమస్యపై మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ద్రుష్టికి తీసుకువెళ్లాలని పాలకొల్లు వైస్సార్సీపీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరుగుచున్న తూర్పు కాపుల సమస్యపై నరసాపురం పార్లమెంటు నియోజకవర్గం వైసిపి పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణం రాజు పాలకొల్లు నియోజవర్గం ఇంచార్జ్ గుడాల హరి గోపాల్ (గోపి) కు తూర్పు కాపు సంఘ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఓ.బీ.సీ సమస్య పై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని తూర్పు కాపు సంఘ అధ్యక్షులు లోపింటి చిరంజీవి,వైఎస్ఆర్సిపి పార్టీ స్టేట్ సెక్రటరీ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ,వాకాడ అప్పారావు,పాలకొల్లు వైస్సార్సీపీ పట్టణం అధ్యక్షులు కోరాడ శ్రీనివాసరావు,ఇజ్జాడా చిన్నబాబు, జమ్ము కాశీ విశ్వనాథ్,జామాను బుజ్జి, పాంద్రంకి శ్రీనివాస్,




గొర్రెల రాంబాబు, గేదెల నరసింహారావు,నడిపూడి శ్రీనివాస్, రూమ్కానీ దుర్గారావు పైల శేఖర్, మీసాల దాన నర్సింహులు, రోనంకి శ్రీనివాస్ ,మామిడి సత్యనారాయణ,తూర్పు కాపు సంఘం ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## గ్రామ సచివాలయంవద్ద పి.డి.ఎఫ్.అర్హులజాబితా



R&R Draft Pubilication Villages of VRPuram Mandal

| S. No | Panchayat Name | Village Name | PDF Nos |
|---|---|---|---|
| 1 | Waddigudem | Waddigudem | 589 |
| 2 | | VR Puram | 1081 |
| 3 | | Dharmathallagudem | 167 |
| 4 | Ramavaram | Ramavaram | 115 |
| 5 | | Ramavarampadu | 175 |
| 6 | | Choppali | 216 |
| 7 | | Koppali | 72 |
| 8 | | Somulagudem | 130 |
| 9 | | Sabarirayigudem | 132 |
| 10 | | AV Gudem | 189 |
| 11 | Rajupeta | Rajupeta | 22 |
| 12 | | Rajupeta Colony | 535 |
| 13 | Chinamattapalli | Chintaregupalli | 330 |
| 14 | | Prathipaka | 133 |
| 15 | | Gundugudem | 174 |
| 16 | | Kannaigudem | 57 |
| Total | | | 4117 |

* అసిస్టెంట్,కలెక్టర్,శ్రీసాయిత్,ఐ.ఏ.ఎస్.
* తహసీల్దార్,సరస్వతి,రెవిన్యూ సిబ్బంది.

**వి.ఆర్.పురం పెన్.పవర్.డిసెంబర్.26** మండలంలోని వడ్డిగూడెం,వి.ఆర్.పురం,ధర్మతాళ్ళ గూడెం,తదితర గ్రామాల వారిగా నిర్వాసితుల ఆర్. అండ్.ఆర్.పి.డి.ఎఫ్.లలోఉన్న అర్హులజాబితాలను గ్రామాలకు సంబందించిన గ్రామ సచివాలయం,తహ సీల్దారు,కార్యాలయం,మండల ప్రజాపరిషత్,అభివృద్ధి కార్యాలయాలోని నోటీసుబోర్డు వద్దప్రచురించబడం జరిగిందని,అర్హులు అయి ఉండిజాబితాలలోపేర్లురాని పి.డి.ఎఫ్.లకు విచారణ అనంతరం అర్హులజాబితాలను మరల ప్రచురించబడడం జరుగుతుందని,సంబందిత నిర్వాసితులు ఎవరుకూడాఆందోళన చెందవద్దని,అసి స్టెంట్ కలెక్టర్,శ్రీ సాయిత్,వి.ఆర్.పురంమండలతహసీ ల్దార్,సరస్వతి,ద్వారా ఒక ప్రకటనలో తెలిపారు.వి.ఆర్. పురం మండల నిర్వాసితుల పి.డి.ఎఫ్.గ్రామాల వారిగా సంబంధిత అధికారులు ఈ క్రింద తెలియజేశారు.

## జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ను ఘనంగా సత్కరించిన గండేపల్లి ఆర్యవైశ్య సేవా సంఘం,

**గండేపల్లి, పెన్ పవర్, డిసెంబర్ ,26:** కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షు లు జ్యోతుల నవీన్ రెండోసారి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన శుభ సందర్భంగా గండేపల్లి ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన జ్యోతుల నవీన్ కు మరోసారి జిల్లా అధ్యక్షుడిగా నియమించిన శుభ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశామని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ ఆర్యవైశ్యులను గుర్తించి ఎప్పటికప్పుడు మాకు మంచి చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) మండవిల్లి



వెంకన్న బాబు, జల్లూరి ప్రదీప్, వాకచర్ల నాగేశ్వరరావు, మాతంశెట్టి రాము, కటకం రాంబాబు, ఎక్కి శెట్టి అప్పారావు, సత్యవరపు సత్యనారాయణ, మామిడిపాక వెంకటరత్నం, సత్య వరపు ప్రసాద్, వాకచర్ల గోపి,కటకం వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## లోకంలో ప్రజలందరికీ రక్షణ, సంతోషం తెచ్చిన పండుగే క్రిస్మస్




కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

నర్సిపూడి,ఈతకోట, కొత్తపేట,వాడపాలెం గ్రామాల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

**ఆలమూరు, పెన్ పవర్,డిసెంబర్ 26;** లోకంలో ప్రజలందరికీ రక్షణ, సంతోషం తీసుకొచ్చిన పండగే క్రిస్మస్ అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. నర్సిపూడి, ఈతకోట, కొత్తపేట, వాడపాలెం గ్రామాల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ప్రపంచంలో ప్రజలందరూ సంఘటితమై జరుపుకునే పండుగ క్రిస్మస్ అని, ప్రజలందరికీ క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సమానత్వం, శాంతిని ప్రబోధిస్తూ నీ వలెనే నీ పొరుగువానిని ప్రేమించమని ఏసు క్రీస్తు బోధించారని తెలిపారు. క్రీస్తు బోధనలు ప్రపంచవ్యాప్తంగా మానవులందరినీ ఎంతగానో ప్రభావితం చేశాయని, పాపులను రక్షించడం కోసం శిలువపై రక్తాన్ని చిందించారని తెలిపారు. ఈ క్రిస్మస్ పర్వదినాన ఏసుప్రభువుని ఆరాధించడం ద్వారా శాంతి,సౌఖ్యం లభిస్తాయని ఆయన అన్నారు. తనను తాను తగ్గించుకొనువాడు హెచ్చింపబడును అనే ఏసుక్రీస్తు ప్రవచనం ఆచరణీయమన్నారు. క్రిస్మస్ సందర్భంగా పాస్టర్లకు గౌరవ వేతనాలను ప్రభుత్వం అందించిందని తెలిపారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలో 8,418 పాస్టర్లకు నెలకు రూ.5000 చొప్పున 12 నెలలకు 60 వేల రూపాయలు ఒకేసారి అందించడం జరిగిందన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ లక్ష్యం.

-ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ.




**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 26:** ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్ లక్ష్యమని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ అన్నారు. ప్రత్తిపాడు మండలం పెదశంకర్లపూడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సత్యప్రభ ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమానికి నియోజకవర్గంలోని నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై, తమ సమస్యలు, ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.

బాధితులు తమ సమస్యలను వినతి పత్రాల రూపంలో అందజేయగా, ఆమె ప్రతి ఒక్కరి సమస్యను ఓర్పుతో శ్రద్ధగా విని, సంబంధిత అధికారులతో వెంటనే ఫోన్ ద్వారా మాట్లాడి అధిక శాతం సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు.

తక్షణ పరిష్కారం సాధ్యం కాని కొన్ని సమస్యల విషయంలో కూడా ఆయా శాఖల అధికారులతో సమన్వయం చేసి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ అన్నారు.

## తూర్పుగోదావరి జిల్లా అడిషనల్ ఎస్పీ మురళీకృష్ణ విజయవాడ బదిలీ



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 26:** తూర్పుగోదావరి జిల్లా పోలీస్ కార్యాలయం లో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్ ) గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎన్ . బి.ఎం మురళీకృష్ణ విజయవాడ బదిలీ అయ్యారు. జిల్లాలో సుమారు నాలుగు సంవత్సరాలుగా ఆయన పనిచేస్తున్నారు. విజయవాడ కమిషనరేట్ లో శాంతి భద్రతల విభాగంలో డిసిపి గా నియమితులయ్యారు.

## మండలంలోని కొన్ని గ్రామాలలో విద్యుత్ నిలిపివేత.

రౌతులపూడి మండలంలో కొన్ని గ్రామాలలో శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు రౌతులపూడి విద్యుత్ సబ్ స్టేషన్ లో ఉన్న అన్నీ ఫీడర్స్ పై ఆర్ టి ఎస్ ఎస్ వర్క్ జరుగుచున్నందున. గ్రూపు ఎల్ సి తీసుకుంటున్న కారణం చేత రౌతులపూడి గుమ్మరేగుల మరియు ఎస్ పైడిపాల , రాఘవపట్నం బలరాంపురం ఏ మల్లవరం గిడిజం ఎన్ ఎన్ పట్నం పి. చామవరం ఎం చామవరం పరిధిలో ఉన్నా ఇంటి సర్వీస్ లకు, వ్యవసాయ విద్యుత్ సర్వీసు లుకు ,పంచాయతీ వాటర్ వర్క్ సర్వీస్ లకు మరియు రౌతులపూడి నుండి ఎస్ పైడిపాల , ములగపూడి లో ఉన్న స్టోన్ క్రషర్లు అన్నింటికీ కూడా విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. ఈ విషయాన్ని వినియోగదారులు గ్రహించి డిపార్ట్మెంట్ వారికి సహకరించవలసిందిగా బి వీరభద్రరావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జగ్గంపేట పత్రిక ముఖంగా తెలిపారు

## ధనుర్మాసోత్సవాలు తీర్థ బిందె సేవ



**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 26:** ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసియున్న శ్రీ జగన్మోహిని కేశవ & గోపాల స్వామి వారి దేవస్థానంలో ధనుర్మాసోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల సందర్భంగా శ్రీస్వామివారి అర్చనకు తీర్థ బిందె సేవను ప్రత్యేకంగా నిర్వహించారు.

తెల్లవారుజామున నుంచే ఆలయంలో భక్తుల రద్దీ నెలకొనగా, వేద మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి విశేష పూజలు, అర్చనలు జరిగాయి. తీర్థ బిందె సేవలో పాల్గొన్న భక్తులు స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

ధనుర్మాసం సందర్భంగా ఆలయంలో ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, సేవలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. గ్రామస్తులతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ పరిసరాలు భక్తి నామస్మరణలతో మారుమోగాయి.

# పల్లె నిద్రతో ప్రజలకు మరింత చేరువుగా పోలీసులు



గ్రామస్తులతో మీతోనే మేము అంటున్న సీఐ,ఎస్సై

**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 26;**ఎస్పీ రాహుల్ మీనా ఉత్తర్వులు మేరకు, కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్ ఆదేశాలతో ఆలమూరు మండలంలోని నర్సిపూడి గ్రామంలో శుక్రవారం పోలీస్లు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సీఐ విద్యాసాగర్, ఎస్సై నరేష్, ఏఎస్ఐ సూర్యచంద్ర కలిసి గ్రామంలో నిద్ర చేసి మీతోనే మేము అని పల్లె వాసులకు భరోసా కల్పించారు. గ్రామస్తులతో మమేకమవుతూ వారి సమస్యలను విని, క్షేత్రస్థాయిలో పరిష్కరిస్తామన్నారు. తద్వారా పల్లెల్లో స్థానికులతో మమేకమవడమే కాకుండా ఆయా గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉండేందుకు పల్లెనిద్రతో ఓ కన్నేశారు. అలాగే ముందుగా గ్రామంలోకి వెళ్లి రాత్రి పడుకునే ముందు ఒకసారి గ్రామస్తులతో సమావేశమై సైబర్ నేరాలు, మహిళల భద్రత, శక్తి యాప్, రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను, శాంతిభద్రతల సమస్యలను గుర్తిస్తూ, వాటి పరిష్కారానికి సత్వరం చర్యలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. అనంతరం గ్రామసమస్యలు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే సమస్యల గురించి వారితో చర్చించి, గ్రామాల్లో ఎటువంటి వివాదాలు, అల్లర్లు జరగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ మంత్రి సంగిత జయంతి.

గ్రామ సర్పంచ్ సుభాష్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు.



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 26;**ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, సీనియర్ రాజకీయ నేత, దివంగత సంగిత వెంకటరేడ్డి 95వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. తొలుత మాజీ మంత్రి సంగిత స్వగ్రామమైన పినపళ్లలో గ్రామ సర్పంచ్ సంగిత సుభాష్ ఆధ్వర్యంలో గ్రామస్తులు మాజీ మంత్రి సంగిత జయంతి సందర్భంగా పలు సేవా సామజిక కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం స్థానిక గానుగు చెట్టు వద్ద నున్న మాజీ మంత్రి సంగిత విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నెలకొల్పిన మాజీ మంత్రి సంగిత విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఎంపీటీసీ పెద్దిరెడ్డి పట్టాభి, వక్కపట్ల లక్ష్మణరావు, సంగిత రామ్మూర్తి, గారపాటి త్రిమూర్తులు, నల్లమిల్లి సురేష్ రెడ్డి నామాల సుబ్బారావు, పెద్దిరెడ్డి మహేష్, యనమదల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్పేయి జయంతి ఘన నివాళులు



**కాట్రేనికోన పెన్ పవర్ డిసెంబర్ 26:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామంలో భారతీయ జనతా పార్టీ. స్వర్గీయ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి జయంతి సందర్భంగా మండల పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు మట్టా శివకుమార్ జ్యోతి వెలిగించి నివాళులర్పించినారు ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గ్రంధి నానాజీ జిల్లా కార్యవర్గ సభ్యులు మట్టా సూరిబాబు ముమ్మడివరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల కోటి వెంకటరెడ్డి సలాది శ్రీనివాసరావు బొంతు కనకారావు శీలం కృష్ణ నంద్యాల నరసింహస్వామి మట్ట శ్యామ్ రెడ్డి రమణారావు మట్ట చైతన్య మనీస్వర్ మోహిత్ తదితరులు పాల్గొన్నారు.

### జనార్ధనస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశికి జోరుగా ఏర్పాట్లు

ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీడీవో.




**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 26;**
ఈనెల 30న ముక్కోటి ఏకాదశి మహా పర్వదినాన్ని పురస్కరించుకుని నవ జనార్ధన ఆలయాల్లో ప్రముఖమైన ఆలమూరు శ్రీదేవి, భూదేవి సమేత జనార్ధన స్వామి వారి ఆలయంలో ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. శుక్రవారం ఎంపీడీవో రాజు, ఎమ్మార్వో ప్రకాష్ బాబు, ఎస్సై నరేష్ లకు ఉత్తర ద్వార దర్శనం నిమిత్తం వచ్చే భక్తులకు ప్రభుత్వం తరపున చేయాల్సిన ఏర్పాట్ల గురించిన సిఫార్సు లేఖలను ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, ఈవో నరేంద్ర కుమార్ లు అందజేశారు. ఎంపీడీవో రాజు స్వయంగా ఆలయానికి విచ్చేసి జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. రానున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని, వివిధ శాఖలతో సమన్వయం చేసుకొని ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆయన సూచించారు.

## ఘనంగా వంగవీటి మోహనరంగా వర్ధంతి



**ఆలమూరు, పెన్ పవర్,డిసెంబర్ 26;**వంగవీటి మోహనరంగా 37 వ వర్ధంతి కార్యక్రమం మండలంలోని పినపళ్ల గ్రామంలో సర్పంచ్ సంగీత సుభాష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామంలో ఉన్న రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి వంగవీటి మోహన్ రంగా అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి రంగా ఎనలేని కృషి చేశారని, ఆయన ఆశయాలను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పెద్దిరెడ్డి పట్టాభి,మాజీ ఏఎంసీ చైర్మన్ వక్కపట్ల లక్ష్మణరావు, నామాల సుబ్బారావు,యనమదల శ్రీనివాస్, పెద్దిరెడ్డి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కార్యకర్తలకు 278 స్మార్ట్‌ఫోన్లు పంపిణీ

భీమిలి నియోజకవర్గంలో ఐ.సి.డి.ఎస్ ఆధ్వర్యంలో కార్యక్రమం



**పద్మనాభం, పెన్ పవర్, డిసెంబర్ 26 :**భీమిలి నియోజకవర్గం పరిధిలోని అంగన్వాడి కార్యకర్తల పనితీరును మరింత సమర్ధవంతం చేయాలనే ఉద్దేశంతో ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యం లో 278 మంది అంగన్వాడి కార్యకర్తలకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం శుక్రవా రం పద్మనాభం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు.భీమిలి ప్రాజెక్టు పీఓ ఎం. శ్రీదేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్య క్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఘంటా శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని, పద్మనాభం మండలా నికి చెందిన 57 మంది అంగన్వాడి కార్యకర్తలకు స్మార్ట్‌ఫోన్లు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్మార్ట్‌ఫోన్ల ద్వారా అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికల వివరాలను స్కాన్ చేసి నమోదు చేయడం ద్వారా వారికి పౌష్టికాహారం సకాలం లో అందించవచ్చని తెలిపారు. దీని వల్ల అంగ న్వాడి కేంద్రాల్లో వంద శాతం హాజరు నమోదవ డంతో పాటు సేవల నాణ్యత మరింత మెరుగు పడుతుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం. పార్వతి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోయపాలెంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

బిషప్ డాక్టర్ కేఆర్ సింగ్ ఆధ్వర్యంలో పండుగ సంబరాలు




**భీమిలి,పెన్ పవర్, డిసెంబర్ 26 :**భీమిలి నియోజకవర్గంలోని బోయపాలెం గ్రామంలో క్రిస్మస్ పండుగ వేడుకలు గురువారం అత్యంత భక్తి శ్రద్ధలతో, ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి బిషప్ డాక్టర్ కేఆర్ సింగ్ ప్రధాన అతిథిగా హాజరై, వేడుకలకు నాయకత్వం వహించారు. నేతన్య సంఘాల అ ధ్యక్షుడిగా ఉన్న ఆయన ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఈ వేడుకలు గ్రామాన్ని పండుగ వాతావరణంతో నింపాయి.ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా, క్రిస్మస్ సందేశాలు ప్రజలను ఆ కట్టుకున్నాయి. యేసుక్రీస్తు బోధించిన ప్రేమ, క్షమ, శాంతి సందేశాలు ఈ సందర్భంగా ప్రతిధ్వ నించాయి.వేలాది మంది ప్రజలు వేడుకల్లో పాల్గొనడంతో బోయపాలెం గ్రామం ఉత్సవ శోభతో కళకళలాడింది. చిన్నారులు, మహిళ లు, వృద్ధులు పెద్ద ఎత్తున హాజరై క్రిస్మస్ సంబరాల్లో భాగస్వాములయ్యారు.ఈ సందర్భంగా బిషప్ డాక్టర్ కేఆర్ సింగ్ మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ సమాజంలో ప్రేమ, శాంతి, సోదర భావాన్ని పెంపొందించే మహత్తర పర్వదినమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవం, ఐక్యతతో జీవించాలని ఆయన పిలుపునిచ్చా రు.భక్తుల అధిక హాజరుతో క్రిస్మస్ వేడుకలు విజయవంతంగా ముగియగా, గ్రామంలో ఆనం దోత్సాహాలు వెల్లివిరిశాయి.

## చంద్రంపాలెం జాతర గట్టు శ్రీదుర్గాలమ్మ ఆలయంలో



ఘనంగా శుక్రవారం ప్రత్యేక పూజలు 300 మందికి అన్నసంతర్పణ

**బిమిలి, పెన్ పవర్, డిసెంబర్ 26 :**మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీదుర్గా లమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం విశేష పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. శ్రీ విశ్వావసు నామ సంవ త్సరం, హేమంత ఋతువు, పుష్య మాసం శుక్ల పక్షం షష్ఠి శుక్రవారం సందర్భంగా ఉదయం నుం చి సాయంత్రం వరకు ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్ర మాలు కొనసాగాయి.ఉదయం అమ్మవారికి నిత్య అర్చనలతో పూజలు ప్రారంభమయ్యా యి. అనంతరం కుంకుమార్చన, పుష్పార్చన వంటి విశేష పూజలను ఆలయ అర్చకులు పట్నాల హరిప్రసాద్ శర్మ, మూర్తి శర్మలు తది తరులు నిర్వహించారు. కర్పూర హారతి, మంత్రపుష్ప సమర్పణ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.సాయంత్రం వేళలో అమ్మవారికి పంచామృతాలతో పాటు సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి, ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం నైవేద్యాలు సమ ర్పించి కర్పూర హారతి నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారి దర్శనానికి తర లివచ్చి ఆలయ ప్రాంగణంలో ఉన్న విగ్రహం వద్ద దీపారాధనలు నిర్వహించారు.శుక్రవారం ఉద యం బక్కన్నపాలెం వాస్తవ్యులు రాములు, యశోదల కుమారులు చినబాబు సుమలత దంపతుల సహకారంతో పులిహోర ప్రసాదం ఏర్పాటు చేశారు.మధ్యాహ్నం సమయంలో మధురవాడ మిధిలాపురి వాస్తవ్యులు శ్రీనివాస కృష్ణమణి రేణుక దంపతులు లండన్ అందిం చిన ఆర్థిక సహాయంతో సుమారు 300 మంది భక్తులు, పేదలకు అన్నప్రసాదం అన్నసంతర్ప ణ నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పిల్లా సూరిబాబు, సెక్రటరీ నాగోతి తాతారావు, కోశాధికారి పిల్లా శ్రీనివాసరావు, కమిటీ సభ్యు లు పిల్లా వెంకటరమణ, పోతిన పైడిరాజు, గూ దేల రాజు, పిల్లా రమణ, పిల్లా రాజు, కేశనకుర్తి అప్పారావు పాల్గొన్నారు.అలాగే చంద్రంపాలెం గ్రామ పెద్దలు పీస రామారావు, పిల్లా సత్యన్నా రాయణతో పాటు ముఖ్య సభ్యులు పిల్లా పోత రాజు, వాండ్రాసి అప్పారావు, పోతిన రాంబాబు, సుందర శ్రీను, శంకాబత్తుల శ్రీను, ఆలయ సేవ కులు, అధిక సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమా ల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

# ముగ్గురికి తీవ్ర గాయాలు..



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 26 :** జీకేవీధి మండలం సీలేరు సమీపంలో శుక్రవారం ఉదయం ఎర్రమట్టి దిబ్బలు వద్ద ద్విచక్ర వాహనాన్ని బొలోరా ఫికప్ వ్యాన్ ఢీకొట్టిన సంఘటనలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిసు న్న ముగ్గురు వ్యక్తుల్లో ఇద్దరు మహిళలకు కుడి కాళ్ళు విరిగిపోయి, బైకు నడుపుతున్న వ్యక్తికి తలకు, కుడిచేతి మణికట్టు కు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద సంఘటన సమాచారం తెలిసి వెంటనే సీలేరు ఎస్ఐ యాసిన్ సంఘటనా స్థలానికి చేరుకుని త్రీవ గాయాలతో రక్తపు మడుగులో ఉన్న క్షతగాత్రులను సీఎస్ఆర్ అంబులెన్సులో సీలేరు పీహెచ్సీకి తరలించారు. పీహెచ్సీలో డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో జెన్కో వైద్యులను పిలిపించి ప్రథమ చికిత్సను అందించి మెరగుగైన వైద్య సేవలకు విశాఖపట్నం కేజీహెచ్ కు తరలించారు.దీనికి సంబంధించి ఎస్ఐ యాసిన్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. క్రిస్మస్ పండుగకు సీలేరు పంచాయతీ పార్వతీనగర్ గ్రామానికి ముంచింగిపుట్ మండలం పిట్టగెడ్డ గ్రామానికి చెందిన గొల్లోరి.అనిత (18), ధారకొండ పంచాయతీ పట్టమర్రికి చెందిన వంతల.రత్తు (24), వంతల సిరుమా (20) వచ్చి క్రిస్మస్ పండుగ ముగియడంతో వీరు ముగ్గురు పార్వతినగర్ నుంచి శుక్రవారం ఉదయ ఒక ద్విచక్ర వాహనంపై ధారకొండ వరి కోతల నిమిత్తం వెళ్తుండగా సీలేరు సమీపంలోనే నాలుగు కిలో మీటర్ల దూరంలో గల ఎర్రమట్టి దిబ్బలు వద్ద గల మలుపులో ఒడిశా చిత్రకొండ నుంచి సీలేరు వైపు వస్తున్న ఏపీ 31 హెచ్ 5215 నెంబర్ గల బలోరా ఫికప్
వాహనం
ద్విచక్ర వాహనాన్ని వేగంగా ఢీకొట్టడంతో బైకుపై ఉన్న ఇద్దరు మహిళలకు కుడి కాళ్లు విరిగిపోగా, బైకు నడుపుతున్న రత్తుకు తలకు, కుడిచేతి మణికట్టుకు తీవ్ర గాయాలు కావడంతో సీలేరులో ప్రథమ చికిత్స చేయించి అనంతరం విశాఖ కేజీహెచ్ కు రిఫర్ చేసామన్నారు. వారి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, బొలోరా వాహనం డ్రైవరును అదుపులో తీసుకున్నామని ఎస్ఐ యాసిన్ తెలిపారు.

## సంకాడ పంచాయతీలో రోడ్లు మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని ఇన్చార్జికి వినతి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్ 26:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం సంకాడ పంచాయతీకి వివిధ గ్రామాలకు సిసి రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని గ్రామ కమిటీ అధ్యక్షుడు దేశగిరి గోవిందరావు మండల టిడిపి అధ్యక్షుడు పొత్తురు కొండలరావుతో కలిసి పాడేరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరికి వినతి పత్రం సమర్పించారు. టిడిపి మండల అధ్యక్షునితో కలసి పంచాయతీ అంతా పర్యటించడం జరిగిందని, గ్రామాలలో ఉన్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఇన్చార్జి గిడ్డి ఈశ్వరికి వినతి పత్రం సమర్పించడం జరిగిందని గోవిందరావు తెలిపారు. ఇంచార్జ్ సానుకూలంగా స్పందించారని సిసి రోడ్లు ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని అధికారులకు తెలియజేసి త్వరతిగతిన సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పోత్తూరు కొండలరావు, తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పసుపులేటి నాగమణి, టిడిపి మండల కోశాధికారి శ్రీరాములు, నాయకులు బాబ్జి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.